RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

| | | | | | |
|---|---|---|---|---|---|
| మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 4 ISSUE NO : 4 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, జూన్, 21, 2025 Saturday, June,21,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4/- |

# మలుపులు.. మీద మలుపులు..!



## హైకోర్టులో బండి సంజయ్‌కు స్వల్ప ఊరట..

**హైదరాబాద్, జూన్ 20,తెలంగాణ దిశ:** రాష్ట్ర హైకోర్టులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు స్వల్ప ఊరట లభించింది. తనపై నమోదైన నాలుగు కేసులు కొట్టివేయాలని బండి సంజయ్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను శుక్రవారం విచారణ చేపట్టిన ధర్మాసనం తదుపరి విచారణను జూలై 14వ తేదీకి వాయిదా వేసింది. దీంతో పాటుగా కోర్టుకు హాజరు నుంచి బండి సంజయ్‌కు మినహాయింపు ఇచ్చింది.కాగా, 2021 నవంబర్ 15వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది.



## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగుచూస్తున్న కొత్త విషయాలు
## డేటాను ధ్వంసం చేసినట్లు గుర్తించిన సిట్ అధికారులు

**హైదరాబాద్, జూన్ 20,తెలంగాణ దిశ:** ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజు రోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా మరో అంశం తెరపైకి వచ్చింది. 2023 నవంబర్‌లో ట్యాప్ చేసిన సమాచారం తప్ప.. మిగిలిన డేటాను మొత్తం ధ్వంసం చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో 2023 నవంబర్‌లో ట్యాపింగ్‌కు గురైన నెంబర్లు ఉన్న వారిని మాత్రమే సిట్ అధికారులు విచారణకు పిలుస్తున్నారు. బాధితులుగా ఉన్నరాజకీయ నేతల వాంగ్మూలాలు నమోదు చేసి సాక్షిగా పెడుతున్నారు దర్యాప్తు అధికారులు. ఇదిలా ఉండగా.. తనను నియమించిన మాజీ డీజీపీ మహేందర్ రెడ్డిప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాగా.. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఐదో రోజు సిట్ ముందు విచారణకు హాజరయ్యారు ప్రభాకర్ రావు. విచారణలో ప్రభాకర్ రావును ప్రశ్నిస్తూ ఆయన స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేస్తున్నారు. అయితే ప్రభాకర్ రావు విచారణకు ఏమాత్రం సహకరించడం లేదని సిట్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఐదు రోజులు..గంటల పాటు విచారణ జరిపినప్పటికీ చాలా ప్రశ్నలకు తనకు తెలియదు, గుర్తు లేదనే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. సుప్రీంకోర్టులో రిలీఫ్ ఉండడం వల్లనే సిట్ విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని పోలీసులు చెబుతున్నారు. దీంతోసుప్రీంకోర్టులో ఉన్న రిలీఫ్‌పై ఆగస్టు 4న కౌంటర్ దాఖలు చేయాలని సిట్ నిర్ణయించింది. పోలీస్ ఆఫీసర్ కావడంతో సిట్ అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు చాలా తెలివిగా సమాధానాలు చెపుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అప్పటి ఇంటలిజెన్స్ చీఫ్‌గా ఉన్న అధికారి, ప్రిన్సిపల్ సెక్రెటరీలను కూడా సిట్ విచారణ జరిపి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. అప్పటి ప్రభుత్వ పెద్దలు ఎవరూ తనకు తెలియదని.. అప్పటి డీజీపీ ఆదేశిస్తేనే ఫోన్‌ట్యాప్ చేసినట్లు చెబుతున్నారు ప్రభాకర్ రావు. ఈ క్రమంలో మాజీ డీజీపీని కూడా త్వరలో విచారించి.. స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డ్ చేయనున్నట్లు తెలుస్తోంది.ప్రణీత్ రావు హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేయడంలో ప్రభాకర్ రావు పాత్ర ఉన్నట్లు ఆధారాలు సేకరించింది సిట్.



## అమెరికా సందర్శించాలన్న ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించిన మోదీ..

భువనేశ్వర్: అమెరికా సందర్శించాలన్న ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని తాను తిరస్కరించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. పవిత్ర మహాప్రభు భూమికి తిరిగి రావాలన్న ఉద్దేశంతో అలా చెప్పానన్నారు. శుక్రవారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన బీజేపీ తొలి ప్రభుత్వ వార్షికోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడకు రావడం కోసమే అమెరికా సందర్శించాలన్న అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆహ్వానాన్ని తాను తిరస్కరించినట్లు తెలిపారు.కాగా, రెండు రోజుల క్రితం జీ7 శిఖరాగ్ర సమావేశం కోసం తాను కెనడాలో ఉన్నట్లు మోదీ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తనకు ఫోన్ చేసినట్లు చెప్పారు. 'మీరు కెనడా వచ్చారు కాబట్టి, వాషింగ్టన్‌కు రండి. మనం కలిసి విందు చేసి మాట్లాడుకుందామని ఆయన అన్నారు. అయితే ట్రంప్ ఆహ్వానానికి నేను ధన్యవాదాలు చెప్పా. మహాప్రభువు భూమికి వెళ్లడం నాకు చాలాముఖ్యం. అందుకే ట్రంప్‌ఆహ్వానాన్ని మర్యాదగా తిరస్కరించా. మహాప్రభు పట్ల మీకున్న ప్రేమ, భక్తి ఈ భూమికి నన్ను తీసుకువచ్చాయి' అని మోదీ అన్నారు.

## గజ్వేల్‌లో 3500 ఇండ్లు.. రూ.200 కోట్లతో..
## ఇంటిగ్రేటెడ్ స్కూల్ : మంత్రి వివేక్



**హైదరాబాద్, జూన్ 20,తెలంగాణ దిశ:** గజ్వేల్ సెగ్మెంట్లో 3500 ఇండ్లు నిర్మిస్తామని, రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. గజ్వేల్ పట్టణంలోని బింగి ఎల్లయ్య గార్డెన్స్ లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా గజ్వేల్ శాశనసభ నియోజకవర్గ పరిధిలోని మండలాల ఇందిరమ్మ గృహాల 2వ విడత 2938మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు. ఇందిరమ్మ హయాంలోనే పేదలకు భూమి పంపిణీ, ఇపుడు కాంగ్రెస్ హయాంలోనే పేదల కు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నా యన్నారు. పేదలకు ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన నడుస్తోందన్నారు మంత్రివివేక్ వెంకటస్వామి.గరీబీ హఠావో నినాదంతో పే దల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. వారంపది రోజుల్లో అందరికీ రైతు భరోసా ని ధులు జమ అవుతాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సీఎం కంకణం కట్టుకున్నారన్నారు. కోవిడ్ సమ యంలో వైద్యం కోసం ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. రూ. 10లక్షలవరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారాపేద ప్రజఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. ఎక్కువ ఖర్చుఅయితే సీఎంరిలీఫ్ ఫండ్ ద్వారా ఇస్తున్నామన్నారు. రూ. 900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చామన్నారు.

## హరీశ్ రావు అబద్ధాలు వింటే దేవుడు కూడా ఆశ్చర్యపోతాడు: ముఖ్యమంత్రి



**హైదరాబాద్, జూన్ 20,తెలంగాణ దిశ:** రేవంత్ రెడ్డిఢిల్లీ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా అక్కడ ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీష్ రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టిందంటే ఒకటి నిజాం, మరొకటి కాంగ్రెస్ అని అన్నారు. కేసీఆర్ కట్టింది ఏం లేదని విమర్శించారు. పోలవరంలో మార్పులకు తెలంగాణ అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేశారు. తెలివితేటలకు పొడుగ్గా పెరగడానికి సంబంధం లేదని.. అంత ఎత్తు పెరిగిన హరీష్ రావులో తెలివి ఎంతుందో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. అతి తెలివితో అసహనంతో మాట్లాడుతున్నారని విమర్శించారు. హరీష్ రావు, కేసీఆర్‌ల అబద్ధాలు వింటే.. దేవుడు కూడా ఆశ్చర్యపోతాడు.. నేనేనా వీళ్లను సృష్టించింది అని.. వీళ్లు ఆ రేంజ్‌లో అబద్ధాలు చెబుతున్నారంటూ సీఎం రేవంత్ హాట్ కామెంట్స్ చేశారు. ఇప్పుడు ఎవరు ఒప్పుకున్నా.. ఒప్పుకోకపోయినా మోడీకి చంద్రబాబు అవసరం ఉంది. ఏపీలో టీడీపీ మళ్ళీ గెలవాలంటే గోదావరి నీళ్లు చాలా అవసరం. తెలంగాణలో బీఆర్ఎస్ బతకాలంటే నీళ్ల అంశాన్ని సంజీవనిలా వాడుకోవాలని చూస్తుంది అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజకీయంగా చచ్చిపోయింది. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో బీఆర్ఎస్ ఇంతకాలం బతికిందని అన్నారు. ఏపీతో చర్చలకు మేమే ఒకడుగు ముందుకేస్తాం.. ఏపీతో వివాదాలు కోరుకోవడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల మధ్య విభేదాల పరిష్కారం కోసం మేము సిద్ధంగా ఉన్నాం.. అనవసర రాద్ధాంతం చేయాలని ఆలోచన మాకు లేదన్నారు. అన్ని రాష్ట్రాలతో సత్సంబంధాలను కోరుకుంటున్నాం.. మాకు ఎగువ దిగువ రాష్ట్రాలు ఉన్నాయి.. పై రాష్ట్రాలతో సమస్య ఉంటే ఆంధ్రప్రదేశ్ తో కలిసి మాట్లాడాల్సిన అవసరం కూడా ఏర్పడుతుందని చెప్పారు.

## యుద్ధ విమానాలతో ఇరాన్ లో నిప్పుల వర్షం కురిపించిన ఇజ్రాయెల్
### - వందలమంది మృతి

**న్యూఢిల్లీ,జూన్, 20:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రస్థాయికి చేరాయి. ఇరాన్‌లోని కీలక సైనిక స్థావరా లే లక్ష్యంగా ఇజ్రాయెల్ శుక్రవారం రాత్రి భీకర వైమానిక దాడులకు పాల్పడింది. 60 యుద్ధ విమానాలతో ఇరాన్‌లోని లక్ష్యాలపై నిప్పులు చెరిగింది. ముఖ్యంగా, ఇరాన్ అణు కార్యక్రమంతో సంబంధం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న డిఫెన్సి వ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ (ఎస్పీఎ న్‌డీ) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో దాదాపు 639 మంది మరణించినట్లు ప్రాథమిక సమాచారం. ఇరు దేశాల మధ్య ఈ ఘర్షణ వాతావరణం రెండో వారంలోకి ప్రవేశించింది. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చు కోకుండా నిరోధించడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ మొదటి నుంచి వాదిస్తోంది.



## సీఎం రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్

**హైదరాబాద్, జూన్ 20,తెలంగాణ దిశ:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో నేడు విచారణ జరిగింది. 2016లో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసును కొట్టివేయాలని రేవంత్ రెడ్డిఈ పిటిషన్‌లో కోరారు. ఈ కేసు గోపన్‌పల్లి గ్రామంలోని సర్వే నంబర్ 127లో భూమి వివాదానికి సంబంధించినది కాగా.. ఎస్సీ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు ఎన్. పెద్దిరాజు ఫిర్యాదు ఆధారంగా నమోదైంది. రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, ఇతరులు సొసైటీ భూమిని ఆక్రమించి,జేసీబీతో నిర్మాణాలను కూల్చివేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుదా రుడినికులం పేరుతో దూషించారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రేవంత్ రెడ్డి మూడో నిందితుడిగా పేర్కొనబడ్డారు. జస్టిస్ మౌసుమి భట్టాచార్య ఈ కేసును నేడు విచారించారు. వాదనలు ముగిసిన అనంతరం, హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి 2020లో హైకోర్టును ఆశ్రయించి..




ఈఆరోపణలు రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నవని, ఎలాంటి ఆధారాలు లేవని వాదించారు. విచారణ సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎని మిది మంది సాక్షులను విచారించగా.. వారిలో ఎవరూ రేవంత్ రెడ్డి ఘటనా స్థలంలో ఉన్నట్లు నిర్ధారించలేదు.

## కోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలు
### - మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, జూన్ 20,తెలంగాణ దిశ:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ పీసీసీ చీఫ్ క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్లో నేడు మీడియా సమావేశం నిర్వహించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పలు విషయాలపై వ్యాఖ్యానించారు. హైకోర్టు పరిధిలో ఉన్న బీసీ రిజర్వేషన్ ఆశంలో న్యాయస్థానం స్పష్టత వచ్చాకే తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏకపక్షంగా ప్రకటన చేయడం సరికాదని సూచించానన్నారు. అయితే లోకల్ బాడీ ఎలెక్షన్ కోసం కార్యకర్తలను సిద్ధం చేయడం కోసం, వారిలో ఉత్సాహం నింపడం కోసమే పొంగులేటి ఆ వ్యాఖ్యలు చేసినట్టు వివరణ ఇచ్చారని పీసీసీ చీఫ్ వెల్లడించారు.


ఇక వరంగల్ రాజకీయ అంశాలను తాను గమనిస్తున్నానని తెలిపిన మహేష్ కుమార్ గౌడ్.. కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై నివేదిక కోరినట్టు తెలిపారు. డీసీసీ, పరిశీలకుడి నుంచి నివేదిక వచ్చాక ఆ వ్యవహారంపై స్పందిస్తానని, అప్పటి వరకు తొందరపడి ఎలాంటి వ్యాఖ్యలు చేయబోనని అన్నారు. కాగా గురువారం దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ భర్త కొండామురళి ఓ సమావేశంలో మాట్లాడుతూ.. ఇతర పార్టీల నుంచి వచ్చినవారు తమ పదవులకు రాజీనామా చేయాలని, సురేఖపై అసత్య ప్రచారం మానుకోవాలని హెచ్చరించిన సంగతి తెలిసిందే.

## బర్త్‌డే రోజు వేదికపైనే కంటతడి పెట్టిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము..



**డెహ్రాడూన్,జూన్, 20:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు. ప్రస్తుతం ఆమె మూడు రోజుల డెహ్రాడూన్ పర్యటనలో ఉన్నారు. బర్త్‌డే సందర్భంగా ఆమె డెహ్రాడూన్‌లోని జాతీయ దృష్టి దివ్యాంగజన సాధికారత సంస్థ విద్యార్థులతో కొంత సమయం గడిపారు. దివ్యాంగ విద్యార్థులతో సంభాషించారు. పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు,అతిథులను పలకరించారు. అధ్యక్షురాలు ముర్ము పుట్టినరోజు సందర్భంగా.. ఈ సంస్థ విద్యార్థులు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అంధ విద్యార్థుల ప్రదర్శనను చూసిన ముర్ము భావోద్వేగానికి గురయ్యారు.

# నేడు నాగారంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం




**నాగారం, జూన్ 20, (తెలంగాణ దిశ)** :సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా శనివారం నాగారం లోని పలు ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని నాగారం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా 11 కెవి సింహపురి కాలనీ ఫీడర్ 33/11 కెవి చక్రిపురం ఉప-స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా లక్ష్మి నగర్, సింహాపురి కాలనీ, ఓల్డ్ విలేజ్, వికాస్ నగర్, వెంకటేశ్వర నగర్ కాలనీ, మధురా నగర్, దుర్గాయా నగర్, దత్తాత్రేయ కాలనీ, తారాపురి కాలనీలలో విద్యుత్తు సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. దీంతో పాటు 11 కెవి బండ్లగూడ ఫీడర్ 33/11 కెవి నాగరం ఉప-స్టేషన్ నుండి 2 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా బండ్లగూడ, విరాట్ కాలనీ, ఠాకూర్ కాలనీ, శ్రీ రామ్ నగర్ కాలనీ, మోడీ అపార్ట్‌మెంట్లు, కెఎస్ఆర్ టౌన్‌షిప్, అరుంధతి కాలనీ, ప్రజా సాయి గార్డెన్ రోడ్, రామా కృష్ణ నగర్, సంతోష్ నాగర్, ఐకోమ్ కంపెనీ, లక్ష్మినగర్, లక్ష్మి నగర్, బలహీనమైన విభాగం కాలనీ గార్డెన్, ఇందిరమ్మ కాలనీ, కెఎల్ఆర్ వాటర్ ప్లాంట్ బ్యాక్ సైడ్, వీఆర్ఆర్ హెూమ్స్, పద్మజ ఎన్ క్లేవ్, సెయింట్. అద్రూస్ స్కూల్, లక్ష్మి గణపతి కాలనీ, సాయి శ్రీనివాస్ కాలనీ, బాలాజీ నగర్, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. అదే విధంగా 3.11 కెవి సాయి బాబా టెంపుల్ ఫీడర్ 33/11 కెవి నాగరం ఉప-స్టేషన్ నుండి 11.30 గంటల నుండి 12 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామని ఏఈ తెలిపారు. ఇందులో భాగంగా సాయి బాబా కాలనీ, తూర్పు గాంధీ నగర్, ప్రశాంత్ నగర్, సాయి ధరణి కాలనీ, రాజ్ సుఖ్ నగర్, సాయి మహిమా కాలనీ, నేతాజీ నగర్, హనుమకోండ కాలనీ, తూర్పు హనుమాన్ నగర్, అన్నపూర్ణ కాలనీ, గోవారి ఎన్ క్లేవ్ లలో సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# మూడుసార్లు గెలిచాడు....,

## --30 చెరువులు, కుంటలు కబ్జా చేశారు...,
## - ఎమ్మెల్యే వివేకానందపై కాంగ్రెస్ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి ఫైర్






**కుత్బుల్లాపూర్, జూన్ 20, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మూడుసార్లు గెలిచి 30 చెరువులు, కుంటలు కబ్జా చేశారని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి ఫైరయ్యారు. సూరారంలోని పలు కాలనీల్లో బోరు బావులు ఎండి పోయి తీవ్ర నీటి కొరత ఏర్పడిందంటూ కాలనీ వాసులు కొందరు హన్మంత్ రెడ్డిని కలిసి సమస్యను విన్నవించారు. శుక్రవారం కాలనీల్లో పర్యటించిన ఆయన స్థానికంగా ఉన్న నీటి కుంటను కబ్జా చేయడం వల్లనే నీటి కొరత ఏర్పడిందన్నారు. సర్వే నెంబర్ 21లో ఉన్న కొత్త కుంట చెరువును కొందరు బిఆర్ఎస్ నాయకులు మట్టి పోసి పూడ్చి చెరువును కబ్జాలు చేసి గదులు నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని పలు చెరువులను స్థానిక ఎమ్మెల్యే అనుచరులు కబ్జాలు చేసి ఆక్రమాలకు పాల్పడ్డారని, వారిని వదిలే ప్రసక్తి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, చెరువులు, ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కొత్త కుంట చెరువును ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఆక్రమణకు గురైన చెరువులను పునర్నిర్మించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, శ్రీ రామ్ నగర్, కృష్ణ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ

## - జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, డీఈఓ రాములకు కృతజ్ఞతలు తెలిపిన టీఎస్ జెయూ నాయకులు

జగిత్యాల, జూన్ 20, (తెలంగాణ దిశ) :జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ కోరుట్ల నియోజకవర్గ నాయకులు జిల్లా కలెక్టర్ ను కోరగా తక్షణమే జిల్లా కలెక్టర్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీని కల్పించాలంటూ జగిత్యాల జిల్లా డిఈఓకు సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈఓ రాము జర్నలిస్టుల పిల్లలకి 50 శాతం రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని టీఎస్ జెయు నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా టీఎస్ జెయు అధ్యక్షులు జోరిగే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తరి రాజశేఖర్ మాట్లాడుతూ... జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం పట్ల జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, డీఈఓ రాము, సూపరింటెండెంట్ విజయ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ దివాకర్, మీడియా ఇంచార్జీ రవి రాజ్, ఈసీ మెంబర్లు గట్ల శ్రీనివాస్, సయ్యద్ ఫిరోజ్, శ్రీనివాస్ నాయక్, సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER : JAGTIAL
Present: Sri K.Ramu., M.A., B.Ed.,
Rc. No.3537/A1/2022 Dt.16.06.2025
Sub:- School Education – Fee concession to the children of Telangana State Union of working Journalists – Studying in private recognized schools for the Academic year 2025-26 – Reg.
Ref:- 1.Representation of Telangana State journalists Union (TSJU), Korutla Constituency, dt:13.06.2025
2. Representation of Raikal Press club welfare society(Regd) Raikal, dt:16.06.2025
3. Representation TG working journalist Federation (TWJF-IJU), Jagtial District Committee dt:16.06.2025
****
The District President and General Secretary, Telangana State Union of working Journalists, Jagtial District in the reference 1st cited has submitted representation to the District Collector, Jagtial stating that, their children are studying in various private/unaided recognized schools in the District and requested to provide free education to their children who are studying in fee concession in Jagtial District.
In view of the above, all the private/un-aided recognized schools managements of Jagtial District are requested to consider their request of 50% fee concession to the children of working Journalists Union who are having accreditation cards and the children studying in their schools in Jagtial District under humanitarian grounds.
Sd/-K.Ramu., District Educational Officer (FAC), Jagtial.
To
The President/Secretary Telangana State journalists Union (TSJU), Korutla Constituency Jagtial District.
The President Raikal Press club welfare society(Regd) Raikal.
The President TG working journalist Federation (TWJF-IJU), Jagtial District.
All the Journalists of Jagtial District.(Through the concerned Union)
All the concerned Private Management Schools in the District (through the MEO's concerned)
Copy to the all Mandal Educational Officers in the District for necessary action.
Copy submitted to the District Collector, Jagtial for favour of kind information.
//t.c.f.b.o//
SUPERINTENDENT

# కైసర్ నగర్ లో మౌలిక వసతులు కల్పిస్తాం

## - ఎమ్మెల్యే వివేకానంద్





కుత్బుల్లాపూర్, జూన్ 20, (తెలంగాణ దిశ) :గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ విప్, కెపి.వివేకానంద్ వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొని ఉన్న సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనుల సమస్యను కాలనీ వాసులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరిచామని, ఇదే కైసర్ నగర్ ప్రాంతంలో ప్రతీ గల్లీలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ సదుపాయం కల్పించడంతో పాటు కైసర్ నగర్ ప్రధాన రహదారిని అభివృద్ధి పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, వాటర్ వర్క్స్ జీఎం మాధవి, ఈఈ కిష్టప్ప, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, అజయ్ గుప్తా, మక్సూద్, సాయి బాబా, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, చందు సుంకరి, బోయిని మహేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సమ్మయ్య యాదవ్, రాములు గౌడ్, కరుణాకర్ రాజు, నవీన్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, నయీం, శ్రీనివాస్ యాదవ్, కిషోర్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

# అధిక నీటి బిల్లు సమస్యను పరిష్కరించాలి

**చర్లపల్లి, జూన్ 20, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి డివిజన్ పరిధిలోని మోడీ విస్టాలో వాటర్ బిల్లు అధికంగా వస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం ఖైరతాబాద్ లోని జలమండలి కార్యాలయంలో అశోక్ రెడ్డితో వాటర్ బిల్ అధికంగా వస్తుందని, దానికి తోడు ఇంట్రెస్ట్ కూడా వేయడంతో రూ. 7, 45, 240 వచ్చిందని తెలియజేయగా వెంటనే స్పందించిన ఎండీ సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, మోడీ విస్టా మాజీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి , వీర బ్రమ్మా చారి, కృష్ణ రావు, నర్ర వీర భద్ర రావు, భాస్కర్ , భరణీ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల చివరిలోగా ఇందిరమ్మ ఇళ్లను వంద శాతం గ్రౌండింగ్ చూపించాలి





## - జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 20, (తెలంగాణ దిశ)** : జిల్లాకు మంజూరైన 1,409 ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ను నెలాఖరు లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందు కోసం గృహ నిర్మాణ శాఖ ఇంజినీర్లు ఇంటింటా తిరిగి గ్రౌండింగ్ జరిపించాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలెక్టర్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ఆ శాఖ అధికారులతో సమీక్షించారు. సమావేశంలో మను చౌదరి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాకు మంజూరైన ఇళ్లను పది రోజుల్లోగా వంద శాతం గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాగా జిల్లాకు 1409 ఇళ్లు మంజూరు కాగా అందులో 516 ఇళ్లు ఇప్పటి వరకు గ్రౌండింగ్ జరిగాయని, ఇంకా 900 ఇళ్లు గ్రౌండింగ్ కావాల్సి ఉందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణ మూర్తి కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ గ్రౌండింగ్ కు మిగిలిన 900 ఇళ్లను 8 మంది ఏఈ లు ఒక్కొక్కరికీ 125 ఇళ్ల చొప్పున బాధ్యత ఇచ్చి ఇంటింటికి తిరిగి వచ్చే వారంలోగా గ్రౌండింగ్ జరిపించేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న స్థానిక కోటా కు సంబంధించిన వెయ్యి 2 - బి హెచ్ కె ఇళ్లను కూడా ఎల్ - 2 జాబితాలో ఉన్న వారికి కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా డబ్బులు లేక ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం చేయలేక పోతున్న వారికి మహిళా సంఘాలలో చేర్పించి వారికి లక్ష రూపాయల రుణాలు మంజూరు చేర్పించడం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకునేలా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను, లబ్ధిదారులను, ఇంజనీర్లను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధికా గుప్త, జిల్లా హౌసింగ్ పీడీ రమణ మూర్తి, డిఈలు, ఎఈ ఇంజినీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమణల నుండి కాపాడాలి

## - తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సూచన





**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 20, (తెలంగాణ దిశ)** :జిల్లాలోని ప్రభుత్వ భూములను గుర్తించి ఆక్రమణల నుండి కాపాడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ లో భూ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. మండలాల వారీగా భూ సమస్యలపై వివరంగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ప్రభుత్వ భూముల భూ వివాదాం, ఆక్రమణలకు గురైన భూముల విషయంలో కోర్టులో ఉన్న కేసులు ప్రస్తుతం ఏ స్థితిలో ఉన్నాయో తెలుసుకున్నారు. ఒక్కొక్క కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తహసీల్దార్లతో అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలను, సూచనలకు కలెక్టర్ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాం ప్రకాష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# 163 శాతం లక్ష్యాలను సాధించిన బ్యాంకర్లకు అభినందనలు






**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 20, (తెలంగాణ దిశ)** :ప్రాధాన్యతా రంగ రుణాల కింద లక్ష్యంలో 163 శాతం సాధించినందుకు అన్ని బ్యాంకులను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా అభినందించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 31 మార్చి 2025తో ముగిసిన సంవత్సరానికి అభివృద్ధి సమన్వయ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబు మోసెస్, నాబార్డ్ ఐఎఫ్ ఇంచార్జీ ఎం. భుజంగ రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎఫ్ ఎల్ సి కౌన్సిలర్ సుధాకర్, మెప్మా పిడి అనిల్, మేడ్చల్ ఎల్ డిఎం సి. శివ ప్రసాద్ తో పాటు అన్ని బ్యాంకుల జిల్లా కంట్రోలర్లు, కో ఆర్డినేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి వార్షిక క్రెడిట్ పుస్తకాన్ని ఈ సందర్భంగా రాధిక గుప్తా ఆవిష్కరించారు.

# రోడ్లపై లారీలు నిలిపితే కఠిన చర్యలు

## - కుషాయిగూడ ఏసిపి వెంకటరెడ్డి



**కుషాయిగూడ, జూన్ 20, (తెలంగాణ దిశ)** :రోడ్లపై లారీలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కుషాయిగూడ ఏసిపి వై. వెంకటరెడ్డి లారీ యజమానులకు తెలిపారు. శుక్రవారం చక్రిపురం చౌరస్తాలో ఇసుక, ఇటుక, కంకర, పునాది రాయి తదితర గృహ నిర్మాణ సామాగ్రి సరఫరా చేసే లారీ యజమానులు, డ్రైవర్లతో సమావేశమయ్యారు. చక్రిపురం చౌరస్తా తోపాటు చర్లపల్లి జైలు వైపు వెళ్లే దారిలో రోడ్లపై వాహనాలు నిలపవద్దని సూచించారు. రోడ్లపై లారీలను నిలపడం వల్ల ప్రమాదాలు జరిగే ఆస్కారంతోపాటు వాహన రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించారు. ట్రాఫిక్, ప్రమాద రహిత రహదారిగా దిద్దుతున్నామని తెలిపారు. ఇందుకు లారీ యజమానులు, డ్రైవర్లు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



**ఏఎస్ రావునగర్ జూన్ 20, (తెలంగాణ దిశ)** :స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమార్తె, విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్టీ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బృందావన్ కాలనీలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నారా భువనేశ్వరికి తెలుగుదేశం నేతలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఉప్పల్ నియోజక వర్గ అడ్ హక్ కమిటి సభ్యులు నీరుకొండ సతీష్ బాబు, మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఉప్పల్ నియోజక వర్గం అడహాక్ కమిటీ సభ్యులు, మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్,టీఎన్ఎస్ ఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, సీనియర్ నేతలు చల్లపల్లి నాగేశ్వరావు, గొట్టిపాటి వెంకటేశ్వరరావు, గోబేరు రమేష్, హరికృష్ణ, సుబ్బారావు, వెంకట్రావు, శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఫైనల్ స్టేజ్‌కు కశ్మీర్ వ్యవహారం..?

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్‌కు చేరుకోబోతుందా..? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది. త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు భారత్ బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది. పాక్ ఆక్యూపైడ్ కశ్మీర్ కేంద్రంగా భారత్‌ను ఇబ్బందిపెట్టడానికి అంతర్జాతీయ వేదికలను పాకిస్తాన్ ఎక్కువగా ఉపయోగిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కరించాలని పాక్ ప్రధాని ఇటీవల భారత్‌కు పిలుపునిచ్చారు. ఈ తరుణంలో.. అసలు భారత్ ఏమనుకుంటుందో అనే సందేహం పాక్ మెదణ్ని తొలిచేస్తున్నట్లుంది. తాజాగా, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లండన్‌లో ఓ కార్యక్రమానికి అటెండ్ అవ్వగా.. అక్కడ ఒక పాకిస్తాన్ జర్నలిస్టు.. మంత్రి జైశంకర్‌ని ఉద్దేశించి ప్రశ్న అడిగారు. అయితే, ఈ ప్రశ్నలో పాక్ జర్నలిస్ట్ విచిత్రమైన వాదన చేశారు. కశ్మీర్‌ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందని అన్నారు. అందుకే, కశ్మీరీలు భారత్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, "కశ్మీర్‌పై శాంతి ఒప్పందం కోసం అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సహాయం తీసుకుంటారా..? ప్రధాని మోడీ.. ట్రంప్‌కు మంచి స్నేహితుడే కాబట్టి, ఆ దిశగా ఏదైనా ప్రయత్నాలు జరగొచ్చా..?" అంటూ పాకిస్తాన్ టోన్‌లో సదరు జర్నలిస్ట్ ఆసక్తికర ప్రశ్నను లేవనెత్తారు. అయితే, జర్నలిస్ట్ ఉద్దేశం అర్థమైన మంత్రి జైశంకర్ అంతే స్పష్టంగా ఆన్సర్ ఇచ్చారు. లండన్‌కు చెందిన థింక్ ట్యాంక్ 'చాథమ్ హౌస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో.. కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఏంటనే అంశంలో మంత్రి జైశంకర్ 'టిట్ ఫర్ ట్యాట్'లా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ కాశ్మీర్ విషయంలో చాలా మంచి పనులే చేసిందని అన్నారు. అలాగే, కశ్మీర్‌లో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అందులో మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడమనీ.. కాశ్మీర్‌లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగనీ.. భారీగా పెరిగిన ఓటింగ్‌తో ఇటీవల ఎన్నికలు నిర్వహించడం మూడవ అడుగని అన్నారు. ఇక, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన 'కాశ్మీర్‌లోని దొంగిలించిన భాగాన్ని' భారతదేశానికి తిరిగి ఇచ్చిన తర్వాత కాశ్మీర్ సమస్య "పరిష్కరించబడినట్లే" అని జైశంకర్ స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకోవడం మాత్రమే కశ్మీర్ అంశంలో పరిష్కరించాల్సిన ఏకైక సమస్య అని భారత్ పలు సందర్భాల్లో చెప్పింది. జమ్మూ కాశ్మీర్‌లోని దాదాపు 78 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకుందన్న మాటను పదే పదే చెబుతోంది. 1994 పార్లమెంటు తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భారత్ వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "జమ్మూ కశ్మీర్, లడఖ్‌కు సంబంధించినంత వరకూ మొత్తం భూభాగం భారతదేశంలో అంతర్భాగంగా ఉండేవి, ఉన్నాయి, ఉంటాయి అని" పేర్కొన్నారు. అలాగే, "పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న అన్ని ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని" ఈ తీర్మానం పిలుపునిచ్చింది. మంత్రి జైశంకర్ లండన్‌లో తాజాగా చేసిన వ్యాఖ్యలకు పాకిస్తాన్ నుండి తీవ్రమైన స్పందన వచ్చింది. పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. "మార్చి 5న భారత విదేశాంగ మంత్రి జమ్మూ కాశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలను పాకిస్తాన్ తిరస్కరిస్తుందని అన్నారు. భారతదేశం గత 77 సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్‌ను ఆక్రమిస్తుందనీ.. భారత్ ఆక్రమించిన ఆ ప్రాంతంలోని పెద్ద భూభాగాలను ఖాళీ చేయాలని" డిమాండ్ చేశారు. కట్ చేస్తే ఫ్లాష్ బ్యాక్‌లో ఇటీవల.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దీనికి విరుద్ధంగా శాంతి మంత్రం వల్లించారు. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో.. "కాశ్మీర్ సంఘీభావ దినోత్సవం" సందర్భంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ యావత్తూ భారత భూభాగమని మంత్రి జైశంకర్ చెప్పడం కొత్తేమీ కాదు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో భాగమని? ప్రతి భారతీయ రాజకీయ పార్టీ ఖూఐ భారతదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోడానికి కట్టుబడి ఉందని చెప్పారు. ఆ మధ్య, న్యూఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన సంభాషణలో కూడా జైశంకర్ దీన్ని స్పష్టం చేశారు..పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న జమ్మూ కశ్మీర్ భాగాన్ని తిరిగి తీసుకుంటామంటే.. దాన్ని ఎవరు ఆపుతున్నారు? దాన్ని తిరిగి తీసుకోవద్దని కశ్మీర్ ప్రజలు ఎప్పుడైనా చెప్పారా?" అని ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు. కార్గిల్ యుద్ధంలో కూడా భారతదేశానికి పీఓకెను తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం వచ్చిందనీ.. కానీ, అలా చేయడంలో భారత్ ఎందుకు విఫలమైందని అబ్దుల్లా అడిగారు. ఇక, కేంద్రం పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలోనే.. ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న జమ్మూ-కశ్మీర్ భాగాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఒమర్ అబ్దుల్లా కోరారు. ఇటీవల చైనాతో భారతదేశ సంబంధం కాస్త మెరుగుపడుతుందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. చైనా గురించి, మాట్లాడుతూ? టిబెట్‌లో కైలాస పర్వత తీర్థయాత్ర మార్గం ప్రారంభంతో సహా అక్టోబర్ 2024 నుండి జరిగిన కొన్ని పరిణామాలు చైనా-భారత్ సంబంధాలను మెరుగుపరుస్తున్నాయని అన్నారు. "ప్రపంచంలో రెండు బిలియన్లకు పైగా జనాభా కలిగిన ఏకైక దేశాలుగా చైనాతో మాకు చాలా, చాలా ప్రత్యేకమైన సంబంధం ఉందనీ.. రెండు దేశాల ఆసక్తులను గౌరవించే, సున్నితత్వాలను గుర్తించే, ఇద్దరికీ ఉపయోగకరంగా ఉండే సంబంధాన్ని భారత్ కోరుకుంటుంది" అని అన్నారు. గత దశాబ్ధ కాలంలో భారత్‌కు సరిహద్దు దేశాల వ్యవహారంలో ప్రతికూల పరిస్థితులే ఎదురయ్యాయి. మాల్దీవుల నుండి నేపాల్ వరకూ ఒక రకమైన సమస్య ఉంటే? శ్రీలంక, బంగ్లాదేశ్‌ల నుండీ మరో రకమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక, పాకిస్తాన్, చైనాలు సందు దొరికితే భారత్ భూభాగాన్ని ఆక్రమిం చుకోడానికి సరంజామాలు రెడీ చేసుకుంటూనే ఉన్నాయి. ఆర్థికంగా భారత్ పరుగులు పెడుతుంటే? రక్షణ రంగంలో అభివృద్ధి సాధిస్తుంటే? ఇంకోవైపు నుండీ? చైనా సహాయంతో పాకిస్తాన్ రెచ్చిపోతూనే ఉంది. చైనా నుండి భారీగా ఆయుధాలు కొనుగోలు చేస్తూ భారత్‌నే ఛాలెంజ్ చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ మాటలు చెప్పడాన్ని దాటి ఏదైనా చేయాలనే కామెంట్లు ఎప్పటి నుండో వినిపిస్తున్నాయి. మరి, భారత్ దీనికి పరిష్కారం ఎలా సాధిస్తుందో చూడాలి.

## "తెలంగాణ దిశ కథనానికి స్పందన"

# నార్త్ కమలానగర్‌లో ఎట్టకేలకు తొలగిన స్పీడ్ బ్రేకర్ల బెడద





**ఏఎస్ రావునగర్, జూన్ 20, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ నార్త్ కమలానగర్ లో ఇష్టారాజ్యంగా వేసిన స్పీడ్ బ్రేకర్లను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించి వేశారు. నార్త్ కమలా నగర్ లోని ఒరోడ్డులో ఐదారు చోట్ల స్పీడ్ బ్రేకర్లు వేయడం విమర్శలకు తావిచ్చింది. స్పీడ్ బ్రేకర్ల కారణంగా పాదచారులు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని **"కాలనీలలో అడ్డగోలుగా వెలుస్తున్న స్పీడ్ బ్రేకర్లు.., పట్టించుకోని అధికారులు"...** శీర్షికన ఈ నెల 18న **"తెలంగాణ దిశ"**లో వార్తా కథను ప్రచురి తమైన విషయం విధితమే. దీంతో అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను తొలగించి వేశారు. ప్రయాణికులకు ఇబ్బందిగా మారిన స్పీడ్ బ్రేకర్లను తొలగించిన అధికారులకు సమాచార హక్కు సాధన సమితి, జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



### స్పీడ్ బ్రేకర్లు.. రోడ్డు కట్టింగులు.. రోడ్ల మూసివేతలు @ అంతా మా ఇష్టం...

కాలనీలలో అడ్డగోలుగా వెలుస్తున్న స్పీడ్ బ్రేకర్లు.., పట్టించుకోని అధికారులు...

**కాప్రా, జూన్ 17, (తెలంగాణ దిశ) :** కాప్రాలో స్పీడ్ బ్రేకర్లు, రోడ్డు కటింగ్ లు, రోడ్ల మూసివేతలు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో కాలనీలలో ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా తయారయింది. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారులలో సైతం స్పీడ్ బ్రేకర్లు వేస్తున్న అడిగే నాథుడే లేకుండా పోయాడు. దీనికి తోడు ఇష్టారాజ్యంగా రోడ్లను తవ్వి పైప్ లైన్లు, డ్రైనేజీలు వేస్తున్న పట్టించుకునే నాథుడే లేడు. అదేవిధంగా ఇంటి నిర్మాణం సందర్భంగా రోడ్లను మూసివేస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఆయా కాలనీలలో స్థానికులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. రోడ్లను బ్లాక్ చేయడం ఏమిటని ప్రయాణికులు అడిగితే దౌర్జన్యానికి దిగుతున్నారు. ముఖ్యంగా స్పీడ్ బ్రేకర్ల వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడ్డగోలు స్పీడ్ బ్రేకర్ నిర్మాణాలపై జీహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ లాభం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విచ్చలవిడిగా జరుగుతున్న రోడ్డు కట్టింగుల గురించి పట్టించుకునే నాథుడే లేకపోవడంతో రోడ్లు వేసిన కొన్ని రోజులకే తవ్వకాలు జరుగుతున్నాయి. ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించని సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇటీవల నేతాజీ నగర్ చౌరస్తా తో పాటు కాప్రా ఆదిత్య నగర్ లో రోడ్డును తొవ్వినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. రోడ్డు తవ్వకానికి వేసిన అపరాధ రుసుంను సైతం వసూలు చేయడంలో జాప్యం జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా నార్త్ కమలానగర్ లో ఇష్టా రాజ్యంగా స్పీడ్ బ్రేకర్లు ను ఏర్పాటు చేశారు. రాత్రికి రాత్రి రోడ్లను బ్లాక్ చేసి స్పీడ్ బ్రేకర్లను నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. 100 మీటర్లకు ఒక స్పీడ్ బ్రేకర్ చొప్పున నిర్మించి ప్రయాణికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతోపాటు ఏఎస్ రావు నగర్ డివిజన్ భవాని నగర్ లో సైతం అక్రమంగా స్పీడ్ బ్రేకర్లు నిర్మించారు. చర్లపల్లి డివిజన్ వివిఎస్.రెడ్డి నగర్ లో నిర్మించిన స్పీడ్ బ్రేకర్లపై అనేక విమర్శలు వచ్చినప్పటికీ అధికారుల్లో స్పందన కనిపించలేదు.స్పీడ్ బ్రేకర్ల నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించకపోవడంతో పాటు ఎత్తుగా నిర్మించడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకొని స్పీడ్ బ్రేకర్ల నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా రోడ్డు కటింగ్ లతో పాటు రోడ్డు బ్లాక్ చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ దిశ www.telanganadishaepaper.com 18 Jun 2025 - Page 3, Cell No: 99511 36595

# ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి..!





**తిరుపతి,తెలంగాణ దిశ:** ఏపీ సీఎం చంద్రబాబుపై అనేక రకాల విమర్శలు ఉండేవి. ఆయన కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వరని? బంధుత్వాలను పక్కన పెడతారని.. అలా చేస్తే మరో రాజకీయ కేంద్రంగా మారుతారని భా విస్తారని.. ఇలా ఎన్నెన్నో ప్రచారాలు ఉండేవి. నందమూరి కుటుంబాన్ని తొక్కేసి ఎదిగారని కూడా ఆరోపణలు ఉండేవి. అయితే క్రమేపీ ఆరో పణలన్నీ కరిగిపోతున్నాయి. ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయి. తాజాగా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావును ఆత్మీయ ఆలింగనం చేసుకుని దగ్గర చేర్చుకున్నారు చంద్రబాబు. తెలుగు నాట ఈ ఇద్దరు తోడల్లుళ్ల మధ్య జరిగిన పొలిటికల్ ఫైట్ అందరికీ తెలిసిన విషయమే. చంద్రబాబును విభేదించే దగ్గుబాటి తనకు తానుగా దగ్గరయ్యారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. టిడిపిసంక్షోభ సమయంలో చంద్రబాబుతో పాటు దగ్గుబాటి కలిసి ఉండేవారు. చంద్రబాబు సీఎంగా, వెంకటేశ్వరరావు మంత్రిగా ఉండేవారు. కార్యక్రమంలో వారిద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన వెంకటేశ్వరరావు చంద్రబాబు అంటేనే మండిపడే వారని అందరికీ తెలిసిన విషయమే. అటువంటి వెంకటేశ్వరరావు అదే చంద్రబాబును ఆశ్రయించారు. తమ మధ్య గ్యాప్ ఉండేదని చెప్పుకున్నారు. కానీ కుటుంబం అంటే కలిసిపోవాలి కదా అని అర్థం వచ్చేలా మాట్లాడారు. అటు దగ్గుబాటి పురందేశ్వరి సైతం తన చెల్లెలి భర్త విషయంలో గౌరవంగానే ఉంటున్నారు. ఆది నుంచి నందమూరి కుటుంబం చంద్రబాబు పట్ల గౌరవభావంతోనే ఉంది. టిడిపిలో సంక్షోభ సమయంలో చంద్రబాబు చేసిన పనికి వెన్నుపోటు అన్నారు. కానీ ఉమ్మడి ఏపీ ప్రజలు ఆశీర్వదించారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు సైతం నమ్మకం పెట్టుకున్నారు. అదే సమయంలో నందమూరి కుటుంబానికి చెందిన హరికృష్ణ బతికున్నంత వరకు బావ చంద్రబాబు తోనే కొనసాగారు. మధ్యలో విభేదించి వెళ్లిపోయిన హరికృష్ణ ను చేరదీసి రాజ్యసభ పదవి ఇచ్చారు. బాలకృష్ణ ద్వారా నందమూరి కుటుంబాన్ని ఐక్యం చేసి తన వైపు తిప్పుకోగలిగారు. దశాబ్దాలుగా వైరంతో ఉన్న తోడల్లుడు దగ్గుబాటి కుటుంబాన్ని సైతం చేరదీయగలిగారు. అయితే చంద్రబాబు సరే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా చేరదీయగలరా? అనే ప్రశ్న వినిపిస్తోంది. జగన్మోహన్ రెడ్డినిరాజకీయంగా విభేదించారు సోదరి షర్మిల. ముందుగా వ్యక్తిగతంగా సోదరుడికి దూరమయ్యారు. తరువాత రాజకీయంగా రూటు మార్చారు. మొన్నటి ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. మరోవైపు బాబాయ్ వివేకానంద రెడ్డి కుమార్తె సునీత రెడ్డి కూడా జగన్మోహన్‌రెడ్డిని విభేదిస్తున్నారు. తన తండ్రి హత్య విషయంలో నేరుగా జగన్మోహన్ రెడ్డిని నిందిస్తున్నారు. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తల్లి విజయమ్మ.. కుమారుడు కంటే కుమార్తెకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే ఇప్పటికిప్పుడు చంద్రబాబు మాదిరిగా ఇంట గెలిచే ఛాన్స్ జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదు. దానికి మరికొంత సమయం పట్టే పరిస్థితి ఉంది. షర్మిల ట్రాప్ లో విజయమ్మ: వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ ఆస్తుల వివాదం పెను ప్రకంపనలకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో కుమార్తె షర్మిల వైపు విజయమ్మ నిలిచారు. ఇటీవల సరస్వతి పవర్ వాటాల విషయంలో స్పష్టత ఇచ్చారు. జరిగిన విషయాన్ని మీడియాకు వెల్లడించారు. అయితే దీనిపై తాజాగా స్పందించారు జగన్మోహన్ రెడ్డి. తన తల్లి, సోదరి షర్మిల తో ఆస్తుల వివాదంపై అనేక విషయాలను బయటపెట్టారు. ఇంతటి వివాదానికి కారణం షర్మిల అని వ్యాఖ్యానించారు. షర్మిల అత్యాశతోనే సమస్యలు వస్తున్నాయని వివరించారు. కోర్టు కేసుల దృష్ట్యా వాటాలు అమ్మ పేరిట ఉంచితే.. గిఫ్ట్ డీడ్ లను అడ్డుపెట్టుకొని షర్మిల కాజేయాలని చూస్తోందని జగన్ ఆరోపించారు. అందుకే షర్మిలపై ఒకప్పటి ప్రేమ, ఆప్యాయత ఇప్పుడు లేవని చెప్పుకొచ్చారు జగన్.

కొద్దిరోజులుగా సరస్వతీ పవర్ వాటాల బదలాయింపు వ్యవహారంలో వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జగన్ ఎన్సిఎల్టిలో పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. వాటాల విషయంలో తల్లి విజయమ్మను ముందు ఉంచి షర్మిల వెనుక వ్యవహారం మొత్తం నడిపిస్తోందని చెప్పుకొచ్చారు. షర్మిల తన పంతం నెగ్గించుకోవడానికి అక్రమ చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. వాటాల వివాదంలో తల్లి విజయమ్మ ఆవేదనను అర్థం చేసుకోగలరని పేర్కొన్నారు. తన తల్లి పై గౌరవం ఉందని.. కానీ ఆమె వెనుక ఉండి చెల్లి చేయిస్తున్న అక్రమాలు అడ్డుకోవడానికి పిటిషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. షర్మిల తీరుతో తనకు చాలా నష్టం జరిగిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యక్తిగత రాజకీయ, విభేదాలతో తల్లిని అడ్డం పెట్టుకుని వాటాలను బదలాయించడం వల్ల తనకు నష్టం వాటిల్లిందని జగన్ వివరించారు. హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. చేయి దాటకుండా ఉండేందుకు తనతో పాటు భారతి అమ్మ విజయమ్మ ద్వారా ప్రయత్నాలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. కానీ అవేవీ ఫలించలేదని చెప్పుకొచ్చారు. అందుకే కోర్టుకు ఆశ్రయించవలసి వచ్చిందని చెప్పారు. షర్మిల ఏ కంపెనీలోనూ పెట్టుబడి పెట్టలేదని, నిర్వహణలో భాగస్వామ్యం కాలేదని వివరించారు. తన తల్లి విజయమ్మను షర్మిల బలి పశువు చేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు జగన్మోహన్ రెడ్డి. మా వాటాలను అక్రమంగా లాక్కోవడానికి షర్మిల ప్రయత్నిస్తున్నారని అఫిడవిట్ లో పేర్కొన్నారు. కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద రిజిస్టర్లో పేర్లను మార్చినప్పుడు.. సరైన కారణం ఉంటే జోక్యం చేసుకునే పరిధి ట్రిబ్యునల్ కు ఉంటుందని ఆ పిటిషన్ లో స్పష్టం చేశారు. ఒక పథకం ప్రకారం తన తల్లి విజయమ్మను షర్మిల తెరపైకి తెచ్చారనిజగన్మోహన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. గిఫ్ట్ డీడ్ ప్రక్రియ పూర్తి కాలేదని? వాటాల సర్టిఫికెట్లను తల్లి విజయమ్మకు అందజేయలేదని చెప్పారు. చెల్లితో ఉన్న వ్యక్తిగత, రాజకీయ విభేదాలతో ఈ పిటిషన్ వేశామనడం అవాస్తవమని జగన్‌పేర్కొన్నారు. కేవలం న్యాయబద్ధంగా తమఆస్తులను కాపాడుకునేందుకే ఈ పిటిషన్ వేసినట్లు పేర్కొన్నారు జగన్మోహన్ రెడ్డి. మొత్తానికైతే తన తల్లి ద్వారా షర్మిల బ్లాక్మెయిల్ చేస్తున్నారని అర్థం వచ్చేలా మాట్లాడుతున్నారు జగన్.

# గాల్లో ఎమ్మెల్సీలు..!

**గుంటూరు,తెలంగాణ దిశ:**ఏపీలోచాలామంది ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పనిలో పనిగా తమ పదవులకు సైతం రిజైన్ చేశారు. నాలుగు నెలలు గడుస్తున్నా ఇంతవరకు అవి ఆమో దానికి నోచుకోలేదు. తమ వ్యక్తిగత ఇబ్బందులతో రాజీనామా చేస్తున్నట్లు వారు ప్రకటించారు. శాసనమండలి చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కానీ ఇంతవరకు అవి ఆమోదానికి నోచుకోలేదు. అలాగని ఎమ్మెల్సీలు శాసనమండలికి హాజరు కావడం లేదు. అసలు ఎందుకు ఆమోదించడం లేదు అన్నది తెలియడం లేదు. వారు నిజంగా రాజీనామాను కోరుకోవడం లేదా? లేకుంటే ఇంకో కారణం ఉందా? న్యాయపరంగా పోరాటం చేయడం లేదు ఎందుకు? ఒత్తిడి చేయడం లేదు ఎందుకు? అన్నది ఇప్పుడు ప్రశ్న. ఆగస్టులో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామాచేశారు పోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ చక్రవర్తి. అయినా సరే చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాను ఆమోదించలేదు.

అదిగోఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చారు. చివరకు వ్యక్తిగతంగా చైర్మన్ ను కలిసి స్వచ్ఛందంగా రాజీనామాచేసామని.. తమపై ఎలాంటి ఒత్తిడి లేదని పేర్కొన్నారు. అయినా సరే ఆమోదించలేదు. ఆరు నెలలు పూర్తయిన ఇంతవరకు దానికి అతీగతీ లేదు. అసలు మండలి చైర్మన్ కు రాజీనామాలను ఆమోదించే ఉద్దేశం ఉందా అనే ప్రశ్న వినిపిస్తోంది. అయితే రాజీనామా చేసిన వారు సైతం ఇంతవరకు ఏ పార్టీలో చేరలేదు. రాజీనామా ఆమోదించిన తరువాత కూటమి పార్టీల్లో చేరేందుకు ఎమ్మెల్సీలు సిద్ధంగా ఉన్నారు. దీంతో నెలల తరబడి ఈ అంశం పెండింగ్ లో ఉండిపోయింది. వాస్తవానికి ఎమ్మెల్సీల రాజీనామా తర్వాత వారు వచ్చిన పార్టీలో చేరాలన్నది వ్యూహం. అయితే మండలి చైర్మన్ గా ఉన్న మోసేన్ రాజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేత. శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉంది. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటికి ఆ పార్టీకి 38మంది ఎమ్మెల్సీలు ఉండేవారు. అయితే క్రమేపి వారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. మరో రెండేళ్లు ఇలానే కొనసాగితే టిడిపికి బలం పెరుగుతుం ది. అదే సమయంలో మండలి చైర్మన్ పదవీకాలం కూడా ముగుస్తుంది. అయితే ఇప్పుడు కానీ ఎమ్మెల్సీల బలం తగ్గితే తనకు ఇబ్బందులు వస్తాయని చైర్మన్ మోసేన్ రాజు కు తెలుసు.

అందుకే వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల రాజీనామాను ఆమోదించడం లేదని తెలుస్తోంది. అయితే ఈ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక వ్యూహం ప్రకారం వెళ్తోంది. జగన్మోహన్ రెడ్డి తనను చైర్మన్ రాజు కృతజ్ఞతా భావంతో ఉన్నారు.

మరోవైపు మండలిలో అర్థవంతమైన చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన వాయిస్ను గట్టిగానే వినిపిస్తోంది. చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీలకు అవకాశం ఇస్తున్నారు. మాట్లాడడానికి మైక్ ఇస్తుండడంతో అర్థవంతమైన చర్చలు జరుగుతు న్నాయి. చాలామంది వైసిపి ఎమ్మెల్సీలు ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టేలా మాట్లాడుతున్నారు. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదానికి నోచుకోకపోవడం విశేషం.

## ప్రమాదాలకు నిలయంగా ముర్రేడు కొత్త బ్రిడ్జి

**కొత్తగూడెం,తెలంగాణ దిశ:**లక్ష్మీదేవిపల్లి ముర్రేడు కొత్త బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారింది. బ్రిడ్జిపై అప్రోచ్ రోడ్డు నిర్మాణం సరిగ్గా లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. శ్రీనగర్ రోడ్డు నుండిప్రారంభం అయ్యే ఈ బ్రిడ్జిపై రోడ్డు అంతా ఒకే లేవల్‌గా లేకపోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. నూతన బ్రిడ్జిపై రోడ్డు నిర్మాణం సరిగ్గా చేయకపోవడంతో వాహనదారులు నరకం చూస్తున్నారు.

## కాల్వ పక్కనే ఉంది.. పదకొండు ఎకరాలు ఎండింది

**చివ్వేంల,తెలంగాణ దిశ:**ఆరుగాలం కష్టపడి యాసంగిలో సాగు చేసిన వరి పొలాలకు ఆదాయం సంగతి పక్కన బెట్టి, ఎంతో కొంత చేతికంది కనీసం పెట్టుబడి పైసలు వచ్చినా చాలు అనుకున్నారు రైతన్నలు. కానీ చివరికి పశువుల మేతకు కూడా పనికి రాకుండా ఎండి పోతుండడంతో అన్నదాతలకు దిక్కుతోచని పరిస్థితి. ఇన్నిరోజులుగా ఎస్సారెస్పి కాల్వకు గోదావరి జలాలు విడుదల చేయకపోవడం, రోజు రోజుకూ ఎండల తీవ్రత అధికమవుతుండడం, ఇప్పటికే చెరువులన్నీ ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు సైతం ఆగి ఆగి పోస్తుండడంతో రైతన్నలు దిక్కు తోచని స్థితిలో పడ్డారు. సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలంలో ఈయాసంగి సీజన్‌లో మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు,తండాల్లో ఎస్సారెస్పి ఆయకట్టు, దానికి అనుసంధానమైన చెరువుల కింద 24,150 ఎకరాల్లో వరి సాగు చేశారు. అందులో ఇప్పటికే సుమారుగా 1,500 ఎకరాల్లో వరి పూర్తిగా ఎండిపోయింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఎస్సారెస్పి ద్వారా నీళు అందించకపోతే మరో నాలుగైదు వేల ఎకరాల్లో వరి చేతికందని పరిస్థితి నెలకొంది. 2018 నుంచి 2023 వరకు ఎటువంటి ఇబ్బంది లు లేకుండాసాగు నీళ్లు పుష్కలంగా అందుబాటులో ఉన్నాయి. కాగా ఈ ఏడాది యాసంగి పంటలు పూర్తిగా ఎండిపోయి భారీగా నష్ట పోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. చాలా గ్రామాల్లో ఇప్పటికే పొట్ట దశలోఉన్నవరి పొలాలు చేతికందకుండా పోయాయి. ఈ ఏడు సాగునీ ళ్లతో పాటు తాగు నీళ్లకు సైతం తిప్పలు తప్పవని రైతులు గోడు వెళ్లబోస్తున్నారు. కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: మండలంలోని వల్లభాపురం ఆవాసం జగన్‌నాయక్ తండా శివారులో గత ఎస్సారెస్పీ కాల్వను ఆనుకుని ఉన్న 11 ఎకరాల భూమిని రైతు బానోతు పాండు కౌలుకు తీసుకునిసాగు చేశాడు. కాల్వపక్కనే పొలం ఉన్నప్పటికీ చుక్క నీరుఅందే పరిస్థితి లేక పొలం ఎండిపోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు.

# ఆస్తి తగాదాలో తండ్రిని హతమార్చిన తనయుడు

**యాడికి,తెలంగాణ దిశ:**తండ్రి అన్న మమకారం కూడా లేకుండా తనయుడే ఆయన్ను అతి కిరాతకంగా హత మార్చిన ఘటన యాడికిలో జరిగింది. ఆస్తి పంపకాల విషయంలో తలెత్తిన వివాదం కాస్త హత్యకు దారి తీసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వీరన్నపల్లి గ్రామానికి చెందిన వర్రా లక్ష్మీనారాయణ(48)కు ఇద్దరు భార్యలు. మద్యానికి బానిసగా మారిన లక్ష్మీనారాయణ ఇద్దరు భార్యలను వదిలి తాగుతూ జులాయి తిరుగుతుండేవాడు. యాడికిలోని వెంగమనాయుడు కాలనీలో మొదటి భార్య వరలక్ష్మి, కుమారుడు కార్తిక్ నివాసం ఉంటున్నారు. లక్ష్మీనారాయణ తల్లి నారాయణమ్మ పేరు మీద ఐదెకరాల పొలం ఉంది. ఆస్తి తగాదాపై కోర్టుకు సైతం వెళ్లారు. ఆస్తి అంతా తాగుడుకే కేటాయిస్తుండటంతో పలుమార్లు కుటుంబ సభ్యులు గొడవలు పడ్డారు. ఈక్రమంలో బుధవారం కుంటకట్ట సమీపంలో తారసపడిన తండ్రితో కుమారుడు ఆస్తి విషయంలో వాదనకు దిగాడు. అదికాస్త ఘర్షణకు దారి తీసింది. అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేయడంతో తండ్రి కుప్పకూలిపోయాడు. ఆ వెంటనే కుమారుడు తనతోపాటు



తెచ్చుకున్న కత్తితో గొంతు కోశాడు. దీంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. అనంతరం నిందితుడు కార్తిక్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. రెండో భార్య రమాదేవి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఈరన్న తెలిపారు.

# ప్రత్యేక శిబిరాలు పెట్టి ఏంలాభం?



**చీరాల,తెలంగాణ దిశ:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆధార్ కార్డు ఎంతో కీలకమైంది. ఆధార్ నవీకరణకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో లక్షల మంది ఇంకా దూరంగా ఉన్నారు. మంగళవారం నుంచి  వరకు జిల్లాలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలాల్లో ఎంపీడీవోలు, పట్టణాల్లో పుర కమిషనర్లకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినా ఆధార్ నవీకరణ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. గంటలు తరబడి వేచి ఉన్నా.. సర్వర్ మొరాయించడంతో తిప్పలు తప్పడం లేదు. జిల్లాలోని 96 సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం 64చోట్లే పని చేస్తున్నాయి. మార్పులు చేర్పులు చేయడానికి అక్కడి డిజిటల్ సహాయకులకు ప్రత్యేక శిక్షణ సైతం అందించారు. చీరాల మండలం గవినివారిపాలెంలో ఉదయం కంప్యూటర్ ఆన్ చేయగా.. సాయంత్రం 4 వరకు పని చేయకపోవడం విశేషం. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి ఎదురుకావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే సాంకేతిక సిబ్బంది సాయం తీసుకుని కొన్నిచోట్ల సరిచేశారు. మరికొన్ని చోట్ల మాత్రం సమస్య కొనసాగింది. తొలి రోజు అతికష్టం మీద 1170 దరఖాస్తులను పరిష్కరించినట్లు చెబుతున్నారు. రెండోరోజు గురువారం ఆన్‌లైన్ అవాంతరాలు కొనసాగడంతో ఈ సంఖ్య 633కి పడిపోయింది. జిల్లా వ్యాప్తంగా కొన్ని ఇబ్బందులు తమ దృష్టికి వచ్చినట్లు వార్డు, గ్రామ సచివాలయల జిల్లా అధికారిణి సువార్త పేర్కొన్నారు. సమస్యలు ఎదురైతే ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామన్నారు.

# రెవెన్యూ అధికారులు పనితీరు మెరుగుపర్చుకోవాలి : కలెక్టర్

**రాజంపేట,తెలంగాణ దిశ:** రెవెన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని శాఖ ప్రతిష్టను పెంచేందుకు బాధ్యతాయుతంగా కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని స్థానిక కళాంజలి కల్యాణమండపంలో సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజంపేట డివిజన్ తహశీల్దార్‌లు, డిటిలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు విఆర్ఒలు, విఆర్ఎలతో రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి కార్యాలయం, సిసిఎల్ఎ కార్యాలయం, పిజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారం, డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్ల పరిశీలన, హైకోర్టు, ఆర్‌టిఐ, జాతీయ మానవ హక్కులు, లోకాయుక్త కమిషన్ కేసుల గురించి చర్చించారు. అభివృద్ధి కార్యక్రమాలలో భూసే కరణ, అలియనేషన్ ప్రతిపాదనలు, నాలా కేసులు, డివిజన్ స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ తీర్మానాలు వాటి అమలు, ఓటరు జాబితా సవరణ తదితర అంశాలలో కలెక్టర్ సమ గ్రంగా సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించడమే మన ధ్యేయం కావాలని తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులలో మొత్తం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, ప్రగతిలో ఉన్నవి ఎన్ని, పెండింగ్ లో ఎన్ని ఉన్నాయి, ఎస్ఎల్‌ఎ పరిధిలో ఉన్న దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తుల పై సమీక్షించారు. పిజిఆర్ఎస్ సిఎంకు అత్యంత ముఖ్యమైనదని, ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందని తెలిపారు. రాజంపేట డివిజన్ లో ఫ్రీ హోల్డ్ రిజిస్ట్రేషన్




భూముల పరిశీలనను సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో బాగా నిర్వహించారని అన్నారు. కోర్టు కేసులు లోకాయుక్త, జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. బదిలీ అయిన విఆర్ఒలను వెంటనే రిలీవ్ చేయాలని తహశీల్దార్లకు సూచించారు. బదిలీ అయిన ప్రదేశంలో విర్ఒలు విధుల్లో చేరాలని, విధుల్లో చేరని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జెసి ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ ఆయా అంశాల్లో తహశీల్దార్లు తమ పరిధిలో సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతంగా కృషి చేయాలని చెప్పారు. వలస కార్మికులకు రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిందని ఈ మేరకు నిబంధనలను అవగాహన కల్పించుకొని మండల వారీగా పారదర్శకంగా విచారణ చేసి సిఎస్‌డిటి, డిఎస్ఒలతో సంప్రదించి రేషన్ కార్డులు జారీ చేయాల్సిన జాబితాను రూపొందించాలని పేర్కొన్నారు. సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నదియాదేవి, సర్వే శాఖ జిల్లా అధికారి భరత్ ్నమార్, డిఎసఒ, తహసిల్దార్లు, డిటిలు, సీనియర్ అసిస్టెంట్లు, మండల సర్వేయర్లు, విఆర్ఒలు, విఆర్ఎలు, కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

# 'సూపర్‌సిక్స్'పై శ్రద్ధ పెట్టండి : సిపిఎం



**కడప,తెలంగాణ దిశ:**ఎన్నికల ము ందు టిడిపి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.  సిపిఎం జిల్లా కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో రైతులకు పెట్టుబడి సహాయం రూ.20 వేలు, అమ్మకు వందనం, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, దీపం పథకం కింద ఇస్తున్న మూడు సిలిండర్ల కూడా స్పష్టత లేదని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఇసుక విధానంలో కూడా ఆచరణలో చాలా గందరగోళం ఉందని, ఎన్నికల ముందు నాణ్యమైన విద్యుత్ ఇస్తామని, ఛార్జీల భారం వెయ్యమని చెప్పి అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం ట్రూ ఆప్ ఛార్జీల పేరుతో వేల కోట్ల రూపాయలు ప్రజల పైన విద్యుత్ భారాలు వేస్తుందని విమర్శించారు. గతంలో వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం చెందారని, ఇప్పుడు బాబు కూడా అదే బాటలోనే పయనిస్తున్నారన్న విషయాన్ని ప్రజల గమనిస్తున్నారని తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమ కోసం గతంలో దీక్షలు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కేంద్రంలో ఎన్‌డిఎలో భాగస్వామ్యం అయినా కూడా వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, పరిశ్రమలు తీసుకురావడంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం జిల్లా మహాసభలు డిసెంబర్ 14,15 తేదీలలో నగరంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. మహాసభలలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కోసం, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు, నికర జలాలు, పరిశ్రమల కోసం జిల్లా మహాసభలలో చర్చించి, భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. మహాసభల సందర్భంగా ర్యాలీ, ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకులు పాల్గొంటారన్నారు. జిల్లా మహాసభలు జయప్రదానికి సహాయ, సహకారాలు అందించాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.రామ్మోహన్ జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

## అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే

**కడప,తెలంగాణ దిశ:**కడప నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. నగరంలోని సంజన్న సర్కిల్ నుంచి మాసాపేట రోడ్డు వరకు నూతనంగా నిర్మించిన బిటి రోడ్డును టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వివేకానంద రెడ్డి ఎమ్మెల్యే మాధవిని, శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాటలు చెప్పి చేతల్లో చూపలేకపోయిందని విమర్శించారు.



# ఇసుక వున్నా దారి లేదు..

శ్రీ కుశస్థలిలో ఇసుక వున్నా దారి లేదు..శ్రీ ఓ రైతు పొలంపై వెళ్లాలంటే ట్రిప్పుకు రూ. 500 చెల్లించాలి శ్రీ టిడిపి నాయకులకు ఒత్తాసు పలుకుతున్న అధికారులుప్రజాశక్తి –విజయపురం: రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితం అని చెప్పినా విజయపురం మండలంలో అది ఎక్కడా అమలు కావటం లేదు. కేవీ శ్రీరామపురం వద్ద కుశస్థలి నదిలో ఇసుక వుంది. కానీ ట్రాక్టర్ వెళ్లడానికి దారి లేదు. దీంతో ఇసుక దొరకడం కష్టంగా మారింది. దీన్ని అదునుగా తీసుకొని కొందరు ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ ఇసుకను రూ. 5 వేలుకు అమ్ముకొంటున్నారు. అయితే ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళితే.. రూ. 5వేలుకు ఇసుక అమ్ముతున్న వారి వద్ద ఇసుక కొనుగోలు చేయవద్దని ఉచిత సలహా ఇస్తున్నారే తప్ప%ఔ%ఎక్కవ ధరకు ఇసుక అమ్ముతున్న ట్రాక్టర్ యజమాన్యంపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కుశస్థలి నదికి వెళ్లాలంటే దారి లేదు.. విజయపురం మండలంలోని కేవీ శ్రీరామపురం కుశస్థలి నదిలో వెళ్లడానికి దారి లేదు. ఇటీవల ఇసుక తరలించకుండా అధికారులు దారిని మూసి వేశారు. అంతే కాకుండా ఇటీవల వరదకు దారి కొట్టుకొని పోవడంతో దారి పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ఇసుక ఉన్నా ట్రాక్టర్ వెళ్లడానికి దారి లేకపోవడంతో బయట వ్యక్తుల వద్ద అధిక ధరలకు ఇసుక కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు పొలంలోనే దారి కుశస్థలి నదిలో దారి లేకపోవడంతో స్థానికంగా ఉన్న ఓ రైతు దీన్ని ఆసరగా చేసుకుని తన పొలంలో దారి ఏర్పాటు చేసుకున్నాడు.ుజమాన్యంపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



కుశస్థలినదికి వెళ్లాలంటే దారి లేదు.. విజయపురం మండలంలోని కేవీ శ్రీరామపురం కుశస్థలి నదిలో వెళ్లడానికి దారి లేదు.
ఇటీవల ఇసుక తరలించకుండా అధికారులు దారిని మూసి వేశారు. అంతే కాకుండా ఇటీవల వరదఆ రైతు తన ట్రాక్టర్‌ను నదిలోకి తీసుకెళ్లి ఇసుక తీసుకొని వచ్చి మండలంలో రూ. 5వేలు విక్రయించుకొని సొమ్ము చేసుకొంటున్నాడు. ఎందుకంటే తన ట్రాక్టర్ తప్ప, మిగిలిన వారు ఎవ్వరూ ఆ దారిలో వెళ్లకూడదని ఆ రైతు హెచ్చరిస్తున్నాడు.
వెళితే ఓట్రాక్టరుకు రూ.500 వసూలు చేస్తున్నాడు. దీంతో ఇసుకకు డిమాండ్ ఎక్కువైంది. ఇప్పటికైనా అధికారులు కుశస్థలి నదిలో దారి ఏర్పాటు చేస్తే ఇసుక ఉచితంగా లభిస్తుందని వెంటనే దారి ఏర్పాటు చేయాలని ట్రాక్టర్ యజమానులు కోరుతున్నారు.

# మట్టి అక్రమ తవ్వకాలు నిజమే..!



**అమరావతి,తెలంగాణ దిశ:** వైకాపా పాలనలో మట్టిమాఫియా రెచ్చిపోయింది. అధికారమే అండగా అడ్డగోలు తవ్వకాలు చేసి అక్రమార్జనకు పాల్పడ్డారు. పర్యావరణానికి తూట్లు పొడిచి సొంత జేబులు నింపుకున్నారు. స్థానికులు ఆందోళన చేసినా..అధికారులు అడ్డుకున్నా అక్రమ తవ్వకాలు మాత్రం ఆగలేదు. 2019లో వైకాపా అధికారంలోకి రావడంతోనే చేబ్రోలు మండలంలో అక్రమ తవ్వకాలు మొదలయ్యాయి. నాణ్యమైన గ్రావెల్ లభిస్తుండడంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో పలు ప్రాంతాలకు ఇక్కడి నుంచి మట్టి తరలించారు. నియోజకవర్గ నేత అండదండలతో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేశారు. గోరంత అనుమతులు తీసుకుని కొండంత తవ్వకాలు చేశారు. రూ.కోట్ల జరిమానాలు వేస్తున్నా వెరవక అక్రమ తవ్వకాలు సాగించారంటే అక్రమార్కులు ఏస్థాయిలో ఆర్జన చేశారో వారికే తెలియాలి. ఇక్కడి నుంచి గ్రావెల్ తరలించి రూ.వందల కోట్లు సొమ్ము చేసుకున్నారు. ఈ ఏడాది జనవరిలో అప్పటి మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ మట్టి తవ్వకాలపై ఫిర్యాదు చేయడంతో వైకాపా ప్రభుత్వంలోనే అధికారుల బృందం తనిఖీలు చేసి నివేదిక ఇచ్చింది. వీరనాయకునిపాలెం, శేకూరు గ్రామాల పరిధిలో 2020 నుంచి 2022 డిసెంబరు వరకు మూడేళ్ల వ్యవధిలో జరిగిన తవ్వకాలను పరిశీలిస్తేనే లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిఅక్రమంగా తవ్వితరలించినట్లుఅధికారుల బృందం గుర్తించింది. రెండు గ్రామాల్లోనే ఈస్థాయిలో అక్రమ తవ్వకాలు జరిగితే వడ్లమూడి, శలపాడు, సుద్ధపల్లి తదితర ప్రాంతాల్లో ఎంతస్థాయిలో అక్రమాలు జరిగాయో నిగ్గు తేల్చాల్సి ఉంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో చేబ్రోలు మండలంలో గత అయిదేళ్లలో జరిగిన మట్టి తవ్వకాలపై సమగ్ర విచారణ చేస్తే అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. వీరనాయకునిపాలెం, శేకూరు గ్రామాల్లో భూగర్భగనుల శాఖ నుంచి అనుమతి తీసుకుని నలుగురు తవ్వకాలు చేశారు. వీరంతా శేకూరులోనే అనుమతులు తీసుకున్నారు. 2020 నుంచి 2022 డిసెంబరు వరకు 22 మందికి తాత్కాలిక ప్రాతిపదికన అను మతులు ఇచ్చారు. తాత్కాలిక అనుమతుల ద్వారా 1,81,521 క్యూబిక్ మీటర్లు గ్రావెల్ తవ్వారు. ఇందుకు రూ.90,26,440 వసూలు చేశారు. 2019 నుంచి 2022 మధ్య అక్రమంగా గ్రావెల్ తవ్వి తరలించే వారి నుంచి రూ.1.10 కోట్ల జరిమానా భూగర్భగనుల శాఖ వసూలు చేసింది.

# నేతన్నలకు ఆధునిక శిక్షణ

**మంగళగిరి,తెలంగాణ దిశ:**మారుతున్న సమాజానికి తగ్గట్టుగా నూతన డిజైన్లు ఉత్పత్తికి అవసరమైన శిక్షణ నేతన్నలకు ఇచ్చి వారు తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించనున్నట్లు చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. మంగళగిరిలో మంత్రి లోకేశ్ ఏర్పాటు చేసిన చేనేత వీవర్స్ శాలను  పరిశీలించారు.కార్మికులకు లభిస్తున్న ఆదాయం, ఉత్పత్తి చేస్తున్న చేనేత వస్త్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నేతన్నలు తన కుటుంబ సభ్యులని వారి అభివృద్ధికి తోడ్పాటును అందించాలని మంత్రి లోకేశ్ తనకు చెప్పినట్లు వివరించారు. నూతన డిజైన్లపై శిక్షణ ఇవ్వడంతో పాటు మంత్రి లోకేశ్ ఉపాధి కల్పిస్తున్నారన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ తిరిగి అమల్లోకి తెస్తామన్నారు. దసరా పండగ దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో చేనేత వస్త్ర విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన చేనేత కార్మిక కుటుంబాలకు రూ.25 వేలు పరిహారం, నూలు కోసం అదనంగా మరో రూ.5 వేలు అందజేస్తామన్నారు. వీవర్స్ సర్వీసు సెంటర్ల ద్వారా 6 వేల మందికి, 5302 నూతన డిజైన్లు రూపొందించి శిక్షణ ఇచ్చామ న్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో



375 శిక్షణ తరగతులు నిర్వ హించామన్నారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, నాయకులు జానకీదేవి, దామర్ల రాజు, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు

# డిసెంబరులో రాజధాని పనులు ప్రారంభిస్తాం



**మంగళగిరి,తెలంగాణ దిశ:** రాజధాని పరిధిలోని 30గ్రామాలను సమానంగాఅభివృద్ధి చేస్తామని, త్వరలో అన్ని పనులు ప్రారంభమవు తాయని పుర పాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. నిడమర్రు, కురగల్లు గ్రా మాలకు చెందిన 10 మంది రైతులు 1ఎకరాల భూమిని రాజధాని అవసరాలకోసం స్వచ్ఛందంగా భూ సమీకరణకు ముందు కొచ్చి అంగీకార పత్రాలను అందించారు. మంత్రి నారాయణ ఆ పత్రాలను స్వీకరించి సీఆర్డీఏ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 360 కి.మీ. రోడ్లు, సుమారు 3 వేల అంతర్గత రోడ్లు, అధికారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం భవనాలు, అసెంబ్లీ, హైకోర్టు తదితర నిర్మాణ పనులను డిసెంబరులో ప్రారంభిస్తామన్నారు. '30 గ్రామాల్లో మూడు వేల ఎకరాలు ఇంకా భూ సమీకరణకు రావాల్సి ఉంది. కొంతమంది రైతులు ప్రస్తుతం భూములిచ్చేందుకు తమను సంప్రదిస్తున్నార'ని తెలిపారు. రైతులు ఎవ రు ముందుకొస్తారో మిగిలిన ప్లాట్లలో వారికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. రైతు సోదరులు ఎంతోమంది ముందుకొస్తున్నా రన్నారు. కురగల్లు, నిడమర్రు, తుళ్లూరు మండలం రాయపూడిలో 21 ఎకరాలు రైతులు ఇచ్చారన్నారు. నిర్మాణాలను నిపుణులు పరి శీలించి ఇబ్బంది లేదన్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టులను రద్దుచేసి మళ్లీ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ సీఆర్డీఏ అధికారులు చేపట్టారని వెల్లడించారు. సీఆర్డీఏ అడిషనల్ కమిషనర్ సాయిసూర్య ప్రవీణ్‌చంద్, డిప్యూటీ కలెక్టర్ భీమారావు, తహసీల్దార్ ఆంజనేయులు, ఉప తహసీల్దార్ శ్రీనివాసరావు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు నియంత్రణకు మార్గం ఏదీ ?

ఉమ్మడి జిల్లాలో తరచూ గంజాయి పట్టుబడుతోండటం ఆందోళన కలిగిస్తోంది. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి రోడ్డు, రైలు మార్గానా మహమ్మారి ఇక్కడికి చేరుతోంది. గత 8 నెలల వ్యవధిలోనే ఎక్సైజ్, పోలీసు అధికారులు కిలోల కొద్ది గంజాయిని పట్టుకోవటాన్ని గమనిస్తే దందా ఏ మేరకు సాగుతుందో అర్థమవుతోంది. మరోవైపు గంజాయికి గ్రామీణ యువత, విద్యార్థులు బానిసలుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తున్న విషయం. అనారోగ్యానికి గురవుతామని తెలిసిన వారు మత్తు వీడటం లేదు. ఎక్కువగా నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయి వినియోగిస్తున్నారు. స్థానికులు, ఇతర రాష్ట్రాల వారు ఇక్కడికి రైల్వే మార్గంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తున్నారు. రామగుండం, పెద్దపల్లి, ఓదెల, పొత్కపల్లి, బిజిగిరిషరీఫ్, జమ్మికుంట రైల్వేస్టేషన్లు మహారాష్ట్ర, ఒడిశా,ఏపీ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉండటంతో అక్కడి నుంచి గంజాయిఉమ్మడి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చేరుతోంది. రోడ్డు మార్గంలో రవాణా చేస్తూ కూడా నిం దితులు పట్టుబడ్డ దాఖలాలు ఉన్నాయి. జమ్మికుంట రైల్వేస్టేషన్ వద్ద ఓ మహిళ 400 గ్రాముల గంజాయితో స్థానిక ఆబ్కారీ పోలీసులకు పట్టుబడింది. జమ్మికుంటలో ఉంటూ మహారాష్ట్రకు చెందిన వ్యక్తులతో రైల్వే మార్గంలో గంజాయి రవాణా చేస్తున్న విచారణలో తేలింది.

# రహదారుల అభివృద్ధికి అభ్యంతరం!?

**వరంగల్,తెలంగాణ దిశ:** జిల్లాలో అడవులు విస్తరించిన ప్రాంతాల్లో రహదారుల ప్రగతి కుంటుపడుతోంది.. ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి రూ.కోట్లు కేటాయించినా.. అటవీ శాఖ అనుమతుల్లేవంటూ ఆ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారు. దీంతో ఏళ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. కంకర తేలి.. గుంతలతో కనిపిస్తున్న ఈ రోడ్డు భూపాలపల్లి జిల్లా మ హాముత్తారం మండలం నిమ్మగూడెం నుంచి యత్నారం వెళ్లే దారి.. 16 కి.మీ మేర నిర్మాణానికి ప్రభుత్వం రూ.16కోట్లు కేటాయించగా శంకు స్థాపన చేశారు. అనంతరం అటవీ శాఖ అధికారులు అనుమతుల్లేవం టూ నిలిపేశారు. ఆర్టీసీ బస్సు సేవలు నిలిచిపోయాయి. అత్యవసర స మయంలో 108 వాహనం చేరుకోలేని పరిస్థితి.. కొంతవరకు తారురోడ్డు.. కొంత మట్టిరోడ్డుతో కనిపిస్తున్న చిత్రం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి నుంచి దుబ్బగూడెం వరకు వెళ్లే రోడ్డు. 36 కి.మీ దూరం గల రహదారికి 2016–17ఆర్థిక సంవత్సరంలో రూ.35 కోట్లు కేటాయించారు. 2017లోనే ఒప్పందం చేశారు. 18 కి.మీ వరకు తారు రోడ్డు వేశారు.ఇంకా 18 కి.మీ నిర్మాణ పనులు చేస్తుండగా అటవీ శాఖ అనుమతుల్లేవంటూ అడ్డుకుంది. దాంతో కర్నెగండి ప్రజలు వాగులను దాటుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం పాతఅలుబాక నుంచి సీతారాంపురం వెళ్లే రోడ్డు మధ్యలో ప్రయాణికులు వంకను దాటు తున్న దృశ్యమిది.. ముత్తారం గ్రామాన్ని కలిపే ఈ రహదారి 5.5 కి.మీ ఉంటుంది. రోడ్డు మధ్యలో నాలుగు కల్వర్టులు, తారు వేసేందుకు సర్కారు 2020–21లో రూ.6.5కోట్ల నిధులు కేటాయించింది. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో 2021 జనవరిలో పనులకు శంకుస్థాపన చేశారు. పనులు మొదలుపెట్టకముందే అనుమతుల్లేవంటూ అటవీ శాఖ అడ్డుకుంది. మహ



బూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కార్లాయి నుంచి గూడూరు మం డలం ఊట్ల వరకు 8కి.మీ రహదారికి సర్కారు 2018లో ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా రూ.3.60 కోట్లు మంజూరు చేసింది. పనులు ప్రారంభించి మధ్యలో కల్వర్టుల నిర్మాణం చేశారు. మట్టిపోసి చదును చేసి కంకర పోశారు. ఇంతలో అటవీశాఖ అధికారులు పనులను అడ్డుకున్నారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెం కట్‌రెడ్డి, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ రోడ్ల నిర్మాణ పనుల్లో అటవీ శాఖ అనుమతులపై సమీక్షించారు.నిలిచిన పనుల్లో పురోగతి వస్తుందని ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాలోని అటవీ ప్రాంతాల్లోని గ్రామాల ప్రజలు ఆశిస్తున్నారు. అటవీ స్థలాలకు బదులుగా ప్రభుత్వ స్థలాలు కేటాయించాల్సిన అవసరం ఉంటే వెంటనే కేటాయించి అటవీ అనుమతులు వచ్చేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# మాన్యం భూమి మాయం!

**సూర్యాపేట,తెలంగాణ దిశ:**జిల్లాలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన దేవాలయాల సంఖ్య 146. ఈ దేవాలయా లకు అనుబంధంగా 7,332 ఎకరాల భూమి ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఆయా భూముల్లో 3,477 ఎకరాల భూమిని లీజ్‌కు ఇచ్చారు. ఆయా భూముల ద్వారా రూ.1.44 కోట్ల ఆదాయం వస్తుంది. 1,506 ఎకరాల భూములు కబ్జాకు గురైనట్లు గుర్తించారు. దేవుడి మాన్యం భూములను చాలాఏళ్లుగా కొంతమంది సాగు చేస్తున్నారు. దేవాలయాల భూములు రిజిస్ట్రేషన చేయించడానికి అవకాశం లేదు. అయినా కబ్జాల పర్వం కొనసాగుతూనే ఉంది. చివ్వెంల మండలం ఉండ్రగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామికి చెందిన 11ఎకరాల భూవివాదం అటవీ, దేవాదాయ శాఖల మధ్య నడుస్తోందన్నారు. దేవుడి భూములను కబ్జా చేసిన 9 మందిపై హైకోర్టులో, దేవాదాయ శాఖ ట్రిబ్యూనల్‌లో 12మందిపై కేసులు నడుస్తున్నాయి. దేవుడి మాన్యం భూముల ఆక్రమణ కేసులు ఒక్కటి కూడా రెవెన్యూ శాఖలో లేవని అసిస్టెంట్ కమిషనర్ సులోచన తెలిపారు. దేవుడి మాన్యం భూములను సాగు చేస్తున్న రైతులు ఏడాదికి రూ.3,500లు కౌలు చెల్లించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. అయినప్పటికీ చాలా మంది రైతులు చెల్లించిన దాఖలాలు లేవు. ఆత్మకూరు(ఎస్) మండలం కందగట్ల గ్రామంలోని శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 654 ఎకరాల భూమి ఉంది. ఈ భూములను కోడూరు, కొమ్మాల, కందగట్ల, మంగలితండా, లోయపల్లి, తిమ్మాపురం, కోమటపల్లి గ్రామాలకు చెందిన రైతులు కబ్జా చేసి సాగు చేస్తున్నారు. ఈ భూముల మీదుగా ఎస్సారెస్పీ కాల్వ తవ్వడంతో దేవాదాయ శాఖకు ప్రభుత్వం అప్పట్లో కొంత పరిహారం చెల్లించింది. ఆ డబ్బులతోనే దేవాలయ అర్చకులకు ధూప, దీప, నైవేద్యం కింద వేతనాలను చెల్లిస్తున్నారు. కబ్జా చేసుకుని వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి అధికారులు కౌలు వసూలు చేయడంలేదు. కోట్ల రూపాయల విలువైన భూములు ఉన్నా దేవాలయానికి ఆదాయం ఒక్క పైసా కూడా



రావడంలేదు. సన్నకారు రైతులే కాకుండా బడారైతులు సైతం దేవుడి మాన్యం భూములు కబ్జా చేశారు. అర్వపల్లి మండలంలోని శ్రీయోగానంద లక్ష్మీనృసింహస్వామి దేవాలయానికి సంబంధించిన దేవుడి మాన్యం భూములు సుమారు 750 ఎకరాలకు పైగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ భూములన్నీ ఆ మండలంలోని కొన్ని గ్రామాలు, తండాలకు చెందిన వ్యక్తులు అన్యాక్రాంతం చేసుకుని సాగు చేస్తున్నారు. అయితే అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి అధికారులు నోటీసులు ఇచ్చి మౌనంగా ఉండిపోయారు. అయితే ఆయా భూముల సర్వే నెంబర్లను బయటకు వెల్లడించడానికి కూడా అధికారులు జంకుతున్నారు. భూములన్నీ ఇప్పటికే అన్యాక్రాంతం కావడంతో వాటిని తిరిగి తమ పరిధిలోని తీసుకురావడానికి అధికారులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. అర్వపల్లి మండలకేంద్రంలోని సర్వే నెంబరు 220 నుంచి 224 వరకు, 226 నుంచి 276 వరకు, 278 నుంచి 292 వరకు, 327 నుంచి 351 వరకు, 451 నుంచి 455 వరకు దేవుడి మాన్యం భూములు ఉన్నట్లు సమాచారం. ఈ భూములను కబ్జా చేసి సాగులో ఉన్న రైతులు నుంచి ధూప, దీప, నైవేద్యం కింద దేవుడి మాన్యం వసూలు చేయడంలోనూ నిర్లక్ష్యం వహిస్తున్నారు.

# బలోపేతం దిశగా బడులు..



**మానుకోట,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో మండల విద్యాశాఖాధికారులకు విద్యావిషయక, పరిపాలనా అంశాలకు సంబం ధించి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ శిక్షణ నిర్వహించనుంది. విద్యాశాఖకు సంబంధించిన అన్ని కార్యక్రమాలపై సమగ్రశిక్ష పథకాలపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తారు. కొన్నేళ్లుగా జిల్లాలో కేవలం ముగ్గురు రెగ్యులర్ ఎంఈఓలతో మాత్రమే నడుస్తోంది. గత నెలాఖరులో మండలాల్లోని సీనియర్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకే ఎంఈఓలుగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పజెపుతూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకుజిల్లాలో 18మండలాలకు ఎంఈఓ లు నియమితులయ్యారు. అన్ని మండలాలకు విద్యాశాఖాధికా రులు రావడంతో బడులు బలోపేతం కావడానికి ఆస్కారం ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా వందలాది మంది ఎంఈఓలు నియమితులయ్యారు. వీరిలో చాలా మంది కొత్తవారు బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఎంఈవోలం దరికీ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించింది. మండల విద్యావ్య వస్థలో ఎంఈఓలు నిర్వహించే బాధ్యత కీలకం.

విద్యాశాఖ ఎప్పటికప్పుడు ప్రవేశపెట్టే నూతన విద్యాపథకాల సక్రమ అమలుకు వీరి పర్యవేక్షణ ప్రధానం. ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు పేరిట 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందిచేందుకు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలవుతో ంది. ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం లిప్ కార్యక్రమం జరుగుతోంది. త్వరలో జాతీయ సాధన సర్వే (నాస్)ను నిర్వహించనున్నారు. ఇంకా పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజన పథకం,పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ లాంటి పలు కార్యక్ర మాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యాప్రమాణాల పెంపుదల, సక్రమ పరిపాలనపై ఎంఈఓలకు ఇచ్చే ఈ శిక్షణ బడుల బలోపేతానికి దోహదపడగలదని భావిస్తున్నారు.

# మద్దతు ధరలేక తీవ్రంగా నష్టపోతున్న రైతులు..!?



**ఖమ్మం,తెలంగాణ దిశ:**బహిరంగ మార్కెట్లో తెల్ల బంగారం ధరలు తిరోగమనం దిశకు చేరుతుండడంతో పంటను సాగు చేసిన రైతులు చిత్తు కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాణిజ్య పంటల్లో ఎక్కువ డిమాండ్ ఉన్న పత్తిని ఉమ్మడి జిల్లా రైతులు గడిచిన కొన్నేళ్లుగా ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు. అనువైన నేలలు పుష్కలంగా ఉండడంతో దశాబ్దాలుగా రైతులు పత్తి సాగుకు ప్రాధాన్యమిస్తున్నారు. అదే తరహాలో ఈ ఏడాది కూడా ఏకంగా 2.10 లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు. సాగు ఆరంభంలో భౌగోళిక, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండడం, గులాబీరంగు పురుగు ఉధృతి కూడా లేకపోవడం వంటి కారణాలతో రైతులు రెట్టింపు ఉత్సాహంతో సస్యరక్షణ చర్యలు చేపట్టారు. తీరా పంట పూత, కాత దశకు చేరుకునే సమయంలో ఒక్కసారిగా వరుస తుపాన్లు, రికార్డు స్థాయి వర్షాలు, భారీ వరదలు వచ్చాయి. దీంతో పంటపై ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు నిరాశ ఎదురైంది. వరదల కారణంగా కొన్ని మండలాల్లో ఈ పంట మొత్తానికే తుడిచిపెట్టుకుపోయింది. వర్షాలను తట్టుకొని పంట నిలిచిన ప్రాంతాల్లో పత్తి చీడపీడల ఆశించడం వంటివి ఒక్కసారిగా పెరిగాయి. దీంతో పంటను కాపాడుకునేందుకు రైతులకు మరింత పెట్టుబడి భారం పెరిగింది. అప్పటికే మార్కెట్లో పత్తి ధర క్వింటాకు రూ.8 వేల వరకు పలుకుతుండడంతో మద్దతుకు మంచి ధర వచ్చే అవకాశం ఉందని రైతులు అంచనా వేశారు. తీరా కొత్త పంట మార్కెట్‌కు చేరుకునే సమయంలోనే ప్రైవేట్ ఖరీదుదారులు వారి మాయాజాలానికి తెరతీశారు. దీంతో నెల రోజుల నుంచి పత్తి ధరలు పతనమవుతూ వస్తున్నాయి. పేరుకు మాత్రం ఒకటీ రెండు లాట్లకు గరిష్ఠ ధర ఆన్‌లైన్‌లో బిడ్డింగ్ చూపుతున్నారు. మిగిలిన పంటకు రూ.5,500 నుంచి రూ.6,500 వరకే ధర పెడుతున్నారు. అయితే భారత పత్తి సంస్థ (సీసీఐ) కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే మరింత ప్రయోజనం ఉంటుందని భావించిన అధికారుల అంచనాలు కూడా తలికిందులవుతున్నాయి. గడిచిన మూడు నాలుగు దశాబ్దాలుగా జిల్లాలో పత్తిసాగు గణనీయంగా పెరుగుతోంది. మార్కెటింగ్‌కు అనువైన అవకాశాలు, జిన్నింగ్ మిల్లులు ఉండడంతో ఇదే అదునుగా భావించి రైతులు.. తెల్లబంగారం సాగు చేస్తున్నారు. అయితే రాన్రానూ బీటీ విత్తనాల్లో నాణ్యతా లోపం, కాస్త భిన్నమైన వాతావరణం కారణంగా ఈ ఏడాది తీవ్రనష్టాలను మిగిల్చింది. సాధారణంగా ఎకరానికి పంట సాగు దిగుబడి 10 – 15 క్వింటాళ్లు వస్తుంది. అయితే ఈ ఏడాది ఎకరానికి 4 %–% 5 క్వింటాళు మాత్రమే వస్తుందని రైతులు చెబుతున్నారు. దీంతో సాగుకు పెట్టిన పెట్టుబడి ఖర్చులు కూడా పూడే అవకాశం లేదని వాపోతున్నారు.

# మోడల్ మార్కెట్‌కు మోక్షం ఎప్పుడో?

**మహబూబాబాద్,తెలంగాణ దిశ:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రూ.5.61 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్(సమీకృత శాకాహార, మాంసాహార దుకాణ సముదాయ భవనం) ప్రారంభోత్సవానికి మోక్షం లభించడం లేదు. 2021లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఈ భవన సముదాయానికి పలు పథకాల కింద రూ. 5.61 కోట్లు మంజూరు చేసింది. స్థల సేకరణ సమస్య, వ్యాపారుల మధ్య విభేదాలతో సకాలంలో పనులు ప్రారంభం కాలేదు. గాంధీపార్కులో తాత్కాలికంగా కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్నారు. సభలు, వాకింగ్, క్రీడలు, ఇతర కార్యక్రమాలకు వినియో గించాల్సిన గాంధీ పార్కును ఖాళీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నా రు. సుమారు లక్షకు పైగా జనాభా కలిగిన పట్టణంలో వివిధ ప్రాంతాల వారికి సౌకర్యంగా ఉండేందుకు కొత్త బజార్‌లో మూడు బ్లాకుల్లో ఈ సమీకృత భవన నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం, పట్టణ ప్రగతి, 14వ ఆర్థిక సంఘం, పురపాలక సాధారణ నిధులు, ఎస్‌డీఎఫ్ పథకాల నుంచి రూ.5.61 కోట్లు నిధులు మంజూరయ్యాయి. సకాలంలో విడుదల కాకపోవడంతో గుత్తేదారు ఆలస్యంగా పనులు ప్రారంభించారు. చేసినపనులకు బిల్లులు రానందున గుత్తేదారు నిర్మాణ పనులను నిలిపివే శారు. ఇతర పథకాల ద్వారా గుత్తేదారుకు నిధులు చెల్లించినా, సరిపోవడం లేదంటూ 20 శాతం పనులను వదిలివెళ్లారు. పూర్తిగా పనులు కాకముందే 2023 మే 30న అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ హడావుడిగా భవనాన్నిప్రారంభించి వెళ్లారు. ఆఒక్కే రోజు వ్యాపారం జరిగింది. మళ్లీ ఆభవన సముదాయం ఖాళీగా ఉండడంతో మద్యపాన ప్రియులకు, అసాంఘికకార్యక్రమాలకు అడ్డాగా మారింది. ఆసముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యుత్తు పరికరాలను, ఇతర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు.అప్పటి నుంచి ఆభవనం నిరుపయోగంగానే ఉంటోంది.




నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే మురళీనాయక్ ఆ భవనాన్ని సందర్శించి అసంపూర్తిగా ఉన్న కొన్ని పనులతోపాటు దుకాణ సముదాయం లోకి కోతులు జొరబడకుండా ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించా రు. ఎస్‌డీఎఫ్ నుంచి రూ. 90లక్షలు మంజూరు చేశారు. ఆ పనులు పూర్తయిన తర్వాత కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య వివాదంతో భవనం ప్రారంభం కావడం లేదు.దుకాణాల కేటాయింపులో అనుకూలమైన గదులు కేటాయిస్తామని కొందరు దళారులు వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలుఉండడంతో ముఖ్య ప్రజాప్రతినిధి సంబంధిత అధికారులపై ఆగ్రహంగా ఉన్నట్లు సమాచారం. అందరి సమక్షంలో డ్రా పద్ధతిన దుకాణాలు కేటాయిస్తే వివాదాలు ఉండవని స్థానికులు సూచిస్తున్నారు. ఇటీవల ప్రతిపక్ష పార్టీకి చెందిన ఆక్రమించుకుంటామని హెచ్చరించిన నేపథ్యంలో భవన ప్రారంభం వివాదం చర్చనీయాంశంగా మారింది. కాగా సమీకృత మార్కెట్ భవన సముదాయాన్ని త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రవీందర్ తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

**మామిళ్లగూడెం,తెలంగాణ దిశ:**రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడమే లక్ష్యంగా తమ ప్రభు త్వం చర్యలు తీసుకుంటున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి ఖమ్మం కలెక్టరేట్‌లో టీస్టాల్, లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజనశాల, ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్, బస్టాప్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తామని, వారు తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని తెలిపారు. ఏటా స్వయం సహాయక సంఘాలకు రూ.20 వేల కోట్లను వడ్డీలేని రుణాలుగా అందిస్తామని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీకి అవసరమైన అద్దె బస్సుల సరఫరాను ఇక నుంచి మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ.. మహిళాశక్తి



క్యాంటీన్ ఏర్పాటు వల్ల ఇక్కడ 14 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లాలో గుర్తించిన ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర గిడ్డంగులు, హస్తకళల అభివృద్ధి సంస్థల చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సుబ్బారావు, శిక్షణ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఆర్‌వో రాజేశ్వరి, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, జిల్లా అధికారులు పాల్గొన్నారు

# కొనుగోళ్లలో జాప్యం..దళారుల ఇష్టారాజ్యం!



**జనగామ,తెలంగాణ దిశ:**ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు కొను గోలుప్రక్రియలో ఎదురు చూపులు తప్పడం లేదు. వరి కోతలు పూర్త యి, ధాన్యాన్ని ఆరబోసి అమ్మకాలకు సిద్ధం చేసినా, క్రయవిక్రయాలు ఎప్పుడు జరుగుతాయోనని రైతులు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతు న్నారు. జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలుజి ల్లాలో 30శాతం మాత్రమే ప్రారంభం కావడంతో, అన్నదా తలు దళారు లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. రాష్ట్రంలో ని మిగతా జిల్లాలతో పోలిస్తే జనగామలో వాతావరణ, వనరుల దృష్ట్యా విభిన్నమైన సాగు కొనసాగుతోంది. ఇతర జిల్లాలతో పోలిస్తే 30–45 రోజుల ముందస్తుగానే సాగు పనులు ప్రారంభమవుతాయి. దీంతో వరి కోతలు సెప్టెంబరు చివరి నుంచే ప్రారంభం కావడంతో ధాన్యం దిగుబడి వస్తోంది. అధికారులు ఇందుకు అనుగుణంగా కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించకపోవడంతో ప్రైవేటులో దళారులు తక్కువకే కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జిల్లాలో వానాకాలంలో 2.06లక్షలఎ కరాల్లో సన్న, దొడ్డు రకాల వరి సాగుకాగా4.20 లక్షల మె.ట ధాన్యం దిగుబడి రానుందని అధికారులు అంచనా.ఇందుకు తగ్గట్లుగానే కేంద్రా ల నిర్వహణ చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడిస్తు న్నా, క్షేత్ర స్థాయిలో మాత్రం ఒక అడుగు ముందుకు, రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా సాగుతున్నాయి. ఈ చిత్రంలో ధాన్యం తూర్పార పట్టిస్తున్న రైతు పేరు నామాల ఎల్లయ్య జనగామ మండలం వడ్లకొండ గ్రామం. స్థానికంగా గత 10 రోజుల క్రితం 50 బస్తాల ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమై ఎనిమిది రోజులు పూర్తయినా, ఇంకా ప్రక్రియ జరగడం లేదు. ఈ విషయంపై సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగితే గన్ని సంచులు రాలేదంటూ కాలం వెళ్లదీస్తున్నారని రైతు వాపోయాడు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 30–40 శాతం కోతలు పూర్తైనా జిల్లా యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలతోనే సరిపెడుతోంది. కేంద్రాలకు రావాల్సిన గన్ని సంచులు అందకపోవడం, ధాన్యం ఆరబోతకు రైతులు వేచి చూడలేక సాధ్యమైనంత వరకు ప్రైవేటు వ్యాపారులకు రూ.1800–1900 వరకు విక్రయించాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.

# అంగన్‌వాడీల్లో అరకొర సేవలు




**అశ్వారావుపేట,తెలంగాణ దిశ:**చిన్నారులతోపాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించే లక్ష్యంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను సిబ్బంది కొరత వేధిస్తున్నది. ఖాళీలను భర్తీ చేయకుండా సర్దుబాటు చర్యలతో సరిపెడుతుండడంతో ఉన్నవారిపై అదనపు భారం పడుతున్న ది. పక్క కేంద్రాల సిబ్బందిని సర్దుబాటు చేస్తుండడంతో రెండు కేంద్రా లకు న్యాయం చేయలేక పని ఒత్తిడితో నలిగిపోతున్నారు. కేంద్రాలు మూతపడకుండా నామమాత్రంగా విధులు ముగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పనికి మించిన భారంగా మారింది. ఆయాలు లేనిచోట అంగన్‌వాడీ టీచర్లే పిల్లలకు భోజనం తయారు చేస్తున్నారు. టీచర్లు లేనిచోట పిల్లలు ఖాళీగా కూర్చొని ఆడుకుంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చాలా పోస్టులు ఖాళీగా ఉండడంతో పనిచేస్తున్న సిబ్బందికి అదనపు పనిభారం తప్పడంలేదు. ప్రతిరోజూ ఆయాలు ఇంటి నుంచి పిల్లలను కేంద్రాలకు తీసుకొచ్చి వంటచేసి వడ్డించడం, తిరిగి పిల్లలను ఇండ్లకు పంపించడం చేస్తుంటారు. ఇక టీచర్ విద్యాబుద్ధులతోపాటు ప్రీ స్కూల్ సమయంలో ఆటలు నేర్పిస్తుంది. కానీ కొన్ని కేంద్రాల్లో ఆయాలు లేకపోవడంతో వారి బాధ్యతలను టీచర్లే చేస్తున్నారు. దీంతో సమయంలేక పిల్లలకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నారు. ఇక టీచర్లు లేని కేంద్రాల్లో విద్యాబోధన అందడం లేదు.. ఆయాలు పిల్లలను చూసుకుంటూ వంట చేసి వడ్డించి ఇండ్లకు పంపిస్తున్నారు. ఇన్‌చార్జి బాధ్యతలు మోస్తున్న టీచర్లు వారంలో ఒకటీ రెండ్రోజులు ఆ కేంద్రాలకు వెళ్తున్నారు. కేంద్రాలు దూరం కావడంతో వచ్చి వెళ్లడానికే సమయం సరిపోతుందంటూ టీచర్లు చెబుతున్నారు. ఖాళీలను భర్తీ చేసి అదనపు బాధ్యతల నుంచి ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలతోపాటు గర్భిణులు, బాలింతలకు సేవలు అందుతున్నాయి. మూడేళ్లలోపు పిల్లలకు బాలామృతం, కోడిగుడ్లు, పాలు పంపిణీ, ఆరేళ్లలోపు పిల్లలకు పప్పు, ఆకుకూరలతో భోజనం, గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సంరక్షణ చర్యలు తదితర కార్యక్రమాలు ప్రతిరోజూ జరుగుతుంటాయి. విద్యార్థులకు ఆట వస్తువులతో పూర్వ ప్రాథమిక విద్యను టీచర్లు అందిస్తారు. సిబ్బంది కొరత కారణంగా చాలా కేంద్రాల్లో ఈ సేవలన్నీ సక్రమంగా అందడం లేదు. ఆయా లేకపోవడంతో అదనపు పనులు చేయడం చాలా భారంగా ఉంటోంది. ఇండ్లకు వెళ్లి పిల్లలను కేంద్రా లకు తీసుకురావడంతోపాటు వంట చేసి వడ్డించటం, పిల్లలను తిరిగి ఇండ్లకు పంపించే బాధ్యత టీచర్లపైనే పడుతున్నది. దీనివల్ల ప్రీ స్కూల్ నిర్వహించలేకపోతున్నాం.

# ధ్వజస్తంభంలో ఉన్నదెవరు...?



భారత యుద్ధానంతరం సింహాసనాన్ని అధిష్ఠించిన ధర్మరాజు అధర్మానికి తావులేకుండా రాజ్యపాలన చేస్తున్నాడు. ధర్మమూర్తిగా, ఎదురులేని దాతగా కీర్తిపతాకం అందుకోవాలనే కాంక్షతో ఎడతెరిపి లేకుండా దానధర్మాలు చేయడం మొదలుపెట్టాడు. ఇది గమనిస్తున్న కృష్ణుడు అతనికి తగు గుణపాఠం నేర్పాలనుకున్నాడు. ధర్మరాజుకి అశ్వమేథ యాగం చేయమని సలహా ఇస్తాడు. శ్రీకృష్ణుడి మాట శిరసావహించి యాగం చేస్తాడు ధర్మరాజు. నకుల సహదేవులు సైన్యంతో యాగ అశ్వరక్షకులుగా బయలుదేరుతారు.

ఆ యాగాశ్వం చివరికి మణిపుర రాజ్యం చేరుతుంది. ఆ రాజ్యాన్ని మయూరధ్వజుడు పాలించేవాడు. ఆయన మహా వరాక్రమవంతుడు, గొప్ప దాతగా పేరుపొందాడు. మయూరధ్వజుని కుమారుడైన తామ్రధ్వజుడు పాండవుల యాగాశ్వాన్ని బంధిస్తాడు. తామ్రధ్వజునితో యుద్ధం చేసిన నకుల సహదేవులు, భీమార్జునులు ఓడిపోతారు.

తమ్ములు ఓడిన విషయం తెలిసిన ధర్మరాజు స్వయంగా బయలుదేరగా కృష్ణుడు అతణ్ని వారిస్తాడు. మయూరధ్వజున్ని జయించేందుకు ఒక కపటోపాయాన్ని చెబుతాడు. దాని మేరకు శ్రీకృష్ణుడు, ధర్మరాజు ఇద్దరూ వృద్ధ బ్రాహ్మణుల రూపంలో మణిపురం చేరుతారు. మయూరధ్వజుణ్ని కలుస్తారు. 'దానం కోరుకోమంటాడు' రాజు. అందుకు శ్రీకృష్ణుడు 'రాజా! తమ దర్శనార్థమై మేము వస్తున్న దారిలో ఒక సింహం అడ్డువచ్చి ఈ బ్రాహ్మణుడి కుమారుడిని పట్టుకుని చంపబోయింది. బాలుని విడిచిపట్టవలసిందని పార్థించాము. అప్పుడు సింహం మానవభాషలో 'మీ కుమారుడు మీకు కావాలంటే మణిపుర రాజ్యాధిపతి మయూరధ్వజుని శరీరంలో సగభాగం నాకు ఆహారంగా ఇప్పించమ'ని కోరింది. ప్రభువులు మా యందు దయదలచి తమ శరీరంలో సగభాగం దానమిచ్చి బాలుణ్ని కాపాడమ'ని కోరుతాడు. ఆ మాటలు విని అందుకు మయూరధ్వజుడు అంగీకరిస్తాడు. అతని భార్యాపుత్రులే స్వయంగా కోసి ఇవ్వాలనే నియమాన్ని కూడా విధిస్తాడు కృష్ణుడు. అందుకు తగినట్లుగానే భార్యాపుత్రులు మయూరధ్వజుడి శరీరాన్ని సగానికి కోస్తారు. ఆ దృశ్యం చూసిన ధర్మరాజు.. ఆ మహారాజు దానగుణానికి నివ్వెరపోతాడు. ఇంతలో మయూరధ్వజుని ఎడమకన్ను నుంచి నీరు రావటం గమనించిన ధర్మరాజు 'తమరు కన్నీరు కారుస్తూ ఇచ్చిన దానం మాకు వద్దు గాక వద్దు అన్నాడు. అందుకు మయూరధ్వజుడు 'మహాత్మా! తమరు పొరపాటుపడ్డారు. బాధపడి నా శరీరాన్ని మీకివ్వటం లేదు. నా కుడి భాగం పరోపకారానికి ఉపయోగపడింది. కానీ, ఎడమభాగానికి ఆ భాగ్యం నాకు కలుగలేదు కదా అని ఎడమకన్ను బాధపడుతున్నది' అంటూ వివరిస్తాడు. ఆశ్చర్యపోతాడు ధర్మరాజు. మయూరధ్వజుడి దానశీలతకు మెచ్చిన శ్రీకృష్ణుడు తన నిజరూపాన్ని చూపి ఏదైనా వరం కోరుకోమన్నాడు. 'పరమాత్మా! నా శరీరం నశించినా నా ఆత్మ పరోపకారార్థం ఉపయోగపడేలా నిత్యం మీ ముందు ఉండేటట్లు దీవించండి' అని కోరుకున్నాడు మయూరధ్వజుడు. తథాస్తు అంటూ వరమిస్తాడు వాసుదేవుడు. 'మయూరధ్వజా! నేటి నుంచీ ప్రతి దేవాలయం ముందునూ గుర్తుగా నీ పేరున ధ్వజస్తంభాలు వెలుస్తాయి.

వాటిని ఆశ్రయించిన నీ ఆత్మ, నిత్యం దైవసాన్నిధ్యంలో ఉంటుంది. ముందు నిన్ను దర్శించి ప్రదక్షిణ నమస్కారాలు ఆచరించిన తర్వాతనే ప్రజలు తమ ఇష్టదైవాలను దర్శించుకుంటారు. నిత్యం నీ దగ్గర దీపం ఎవరు ఉంచుతారో వారి జన్మ సఫలం అవుతుంది. నీ శిరస్సు మీద ఉంచిన దీపం రాత్రి సమయాల్లో బాటసారులకు దారి చూపే దీపం అవుతుంది' అంటూ అనుగ్రహించాడు. ఆనాటి నుంచీ ఆలయాల ముందు ధ్వజస్తంభాలు విధిగా ప్రతిష్ఠించడం ఆచారంగా మారింది.

## పశ్చాత్తాప శ్రమ దినాలు

మానవుడు ఎంతటి మహనీయుడో, తప్పులు చేసి అంతటి బలహీనుడైపోతాడు కూడా. ఆ బలహీనత నుంచి మళ్లీ కోలుకోవాలి. తిరిగి శక్తిని పుంజుకోవాలి. ఇక్కడే ప్రతి మనిషీ తన మతాన్ని, దైవశక్తినీ ఆశ్రయిస్తాడు. ఈ ప్రక్రియలో భాగంగా ఒక్కో మతం ఒక్కో రకమైన నియమాలు సూచిస్తున్నది. క్రైస్తవ సమాజం నలభైరోజులపాటు క్రీస్తుకు శిలువ వేసిన సంఘటనలు ధ్యానించుకొంటుంది. శుభ శుక్రవారానికి కచ్చితంగా నలభై రోజుల ముందు నుంచే ఈ నియమాలు పాటిస్తారు.

ప్రభువు మరణానికి సంబంధించి ఆయన ప్రజల కోసం పడిన పాట్లు ధ్యానించుకుం టారు. ఈ నేపథ్యంలో తాము చేసిన తప్పులు, పాపాలను తలుచుకుంటారు. అంటే అబద్ధాలు ఆడటం దగ్గర నుంచి ఇతరుల్ని మోసం చేయడం, హింసించడం, ద్వేషించడం, సోమరితనానికి అలవాటు పడి ఇతరుల శ్రమను దోచుకోవడం లాంటి దుష్కార్యాలను సంస్కరించుకుంటారు. ఇలాంటి పనులు ఇక మీదట చేయకూడదని మనసు మార్చుకొనే ప్రయత్నం చేస్తారు. తమ ప్రవర్తనను మార్చుకోవడానికి ప్రభువు బోధనలను స్మరించుకుంటారు. ఇందుకోసం ఈ నలభై రోజులను ఆధ్యాత్మికంగా గడిపే ప్రయత్నం చేస్తారు.

# కొంప ముంచిన చెల్లని ఓట్లు?

కరీంనగర్: ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంరంభం ముగిసింది. కాని గెలుపోటములపై మాత్రం అన్ని పార్టీ శిబిరాల్లో సుదీర్ఘ సమీక్షలు ప్రారంభమయ్యాయి. టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్, ఖమ్మం స్థానాలను గెల్చుకున్నబీజేపీ, కరీంనగర్ పట్టభద్రుల స్థానంలో మాత్రమే చావు తప్పి కన్ను లొట్టపోయిందని విమర్శ పార్టీ అధినాయకత్వాన్నిఆలోచనలో పడవేసింది. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే కాదు, కనీసం రెండు, మూడు ప్రాధాన్యత ఓట్లతోనైనా నిర్దేశించిన 1,11,672 ఓట్లు (50% + 1) మ్యాజిక్ ఫిగర్ ను అందుకోలేక, మెజార్టీ ఓటుతో ఎలాగోలా బీజేపీ అభ్యర్థి గెలిచారని అనిపించుకున్నారనే అపవాదు మూటగట్టుకున్నారు. ఐతే ఎన్నికలు పూర్తైనా తరువాత గెలిచిన పార్టీ ఎలా గెలిచామో, ఓడినా పార్టీ ఎలా పరాజయం పాలయ్యామనే విషయాలపై అంతర్గత పార్టీ శ్రేణులతో విశ్లేషించుకోవడం సర్వసాధారణమేకాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఈ ఎన్నికల్లో పార్టీ ఎందుకు ఓడిపోయిందో లోతుగా అధ్యయనం చేసే పనిని ప్రారంభించింది. పార్టీ అభ్యర్థి ఓటమికి గల కారణాలను, ప్రధాన పాత్ర పోషించిన అంశాలు ఏమిటి.? అనే వాటిపై అంతర్గత సర్వేకు పూనుకుందిఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు పార్టీ ఏ అభ్యర్థికి మద్దతు ఇవ్వనందున పార్టీ ఈ గెలుపోటములపై పార్టీ నాయకుల నుంచి శ్రేణులు సైతం పట్టించుకోలేదు. కానీ గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల అభ్యర్థిత్వంలో పార్టీ సమర్థవంతమైన అభ్యర్థిని ఎంచుకున్నప్పటికీ, ప్రతిష్టాత్మకంగా భావించిన ఈ స్థానాన్ని కోల్పోయింది. కాబట్టి పార్టీ దీనిని తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ ఈ ఫలితానికి కారణాలపై వివిధ కోణాలలో విశ్లేషించాలని నిర్ణయించుకుంది. కాబట్టి పార్టీ సుప్రీం నాయకులు, పార్టీ అభ్యర్థితో పాటు ఎన్నికల్లో బాధ్యతలు తీసుకున్న నాయకులతో పాటు కేడర్‌ను అందుకు గల కారణాలను అడుగుతోంది. తదుపరి ఎన్నికలలో పార్టీ ఇమేజ్‌పై ఈ ఎన్నిక ప్రభావం చూపుతుందని పార్టీ గట్టిగా భావిస్తోంది. అందుకే చర్యలకు పూనుకుంది. పోలైన మొత్తం ఓట్లలో 28,686 ఓట్లు చెల్లకుండా పోవడం ఫలితాలను తారుమారు చేశాయి. కాంగ్రెస్ అభ్యర్థికి వేసిన మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎక్కువ భాగం చెల్లకుండా పోయాయి. నాయకులు మరియు క్యాడర్ ఓటర్లను సరైన రీతిలో ఓటు వేసేలా ఎందుకు అవగాహన కల్పించలేకపోయారు. గ్రాడ్యుయేట్ ఓటర్లలో ఎక్కువ మంది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా లేరనడానికి ఇది అతి ముఖ్యమైన సంకేతం. కానీ వారు తమ ఓటు సరైన విధంగా ఉపయోగించుకోలేక పోయారు. ఇది కేవలం ఎన్నికల నిర్వాహణ అధికారుల తప్పు మాత్రమే కాదు, పార్టీ క్యాడర్ కూడా అందుకు బాధ్యులేనని అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలకు వెళ్లే ముందు పార్టీ క్యాడర్ ఓటర్లు తమ ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో వారికి అవగాహన కల్పించే విషయంలో విఫలమైనట్లు తెలుస్తోంది. అయితే గ్రాడ్యుయేట్లు కనీసం ఈ ఎన్నికల్లో ఓటు సరైన విధంగా ఎలా వేయాలో తెలుసుకోలేక పోవడంతో కూడా కారణంగా భావిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఇది ఫలితాలపై పెద్ద ఎత్తున ప్రభావం చూపింది. పార్టీ కార్యకర్తలలో చాలా మంది విజయం కోసం అవిశ్రాంతంగా పోరాడారు. కొన్నిచోట్ల నాయకుల నుంచి వారికి సపోర్టు లభించకపోయినా పార్టీ అభ్యర్థి గెలవాలని ప్రయత్నం మాత్రం ఆపలేదు. బూత్ స్థాయి నుంచి నియోజకవర్గం ఈ విషయంలో ఏం తప్పిదం జరిగిందో విశ్లేషించాలని పార్టీ నిర్ణయించుకుంది. దీంతో కొంతమంది పార్టీ నాయకుల్లో గుబులు పట్టుకుంది. పార్టీ అధికార ప్రతినిధిగా చెప్పుకుని సోషల్ మీడియాలో అధిష్టానానికి వ్యతికంగా వ్యాఖ్యలు చేసిన వారిపై పార్టీ అంతర్గత క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. ఈ తరుణంలో బీఆర్‌ఎస్ భవిష్యత్తు ఏమిటి. ప్రధాన నాయకులు పార్టీ మారాలని ఆలోచిస్తున్నారా..? వారు పార్టీ మారాలని నిర్ణయించుకుంటే వారి ప్రధాన ఎంపిక ఏమిటి..? కొందరు కాంగ్రెస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వంలో చేరాలని అనుకోవచ్చు. కొందరు తమ భవిష్యత్ రాజకీయ జీవితం కోసం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గురించి ఆలోచించవచ్చు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కూడా చాలా మంది నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం ఈ రెండు పార్టీలలో చేరారు. కొంతమంది నాయకులు పార్టీ మారడానికి సమ యంకోసం వేచి ఉన్నారు. ఈ సమయంలో నిర్ణయం తీసుకోవడంలో పార్టీ సందిగ్ధంలో ఉంది.

# సౌత్ లో డీలిమిటేషన్ రగడ..!

తమిళనాడు రాజకీయం రగిలిపోతోంది. నివురుగప్పిన నిప్పులా ఆ సెగ ఎప్పుడూ ఉంటూనే ఉంటుంది తమిళనాడులో. కాని, ఆ నిప్పును మరోసారి రగల్చడంలో సక్సెస్ అయ్యారు సీఎం స్టాలిన్. హిందీ భాషకు నియోజకవర్గాల పునర్విభజన అనే అంశాన్ని ముడిపెట్టి ఓ ఉద్యమంగా మారుస్తున్నారు. సీఎం స్టాలిన్.. ఓ పక్కా వ్యూహంతో చేస్తున్న రాజకీయ ఎత్తుగడ ఇది. తమిళనాడులో ఎంపీ సీట్లు తగ్గిపోతున్నాయ్, అదే జరిగితే తమిళ అస్తిత్వానికే దెబ్బ అని అరవ సెంటిమెంట్‌ను గట్టిగానే జనాల్లోకి తీసుకెళ్తున్నారు... సీఎం స్టాలిన్ ఆల్‌పార్టీ మీటింగ్‌కు పిలుపునివ్వగానే ప్రధాన ప్రతిక్షం అయిన అన్నా డీఎంకే కూడా కదిలి వచ్చింది. డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ఎంతటి రాజకీయ వైరం ఉంటుందో దశాబ్దాలుగా చూస్తునే ఉన్నాం. అలాంటిది.. ఒకే వేదిక మీదకు వచ్చాయ్ ఆ పార్టీలు. పైగా.. కొత్తగా పార్టీ పెట్టిన హీరో విజయ్ కూడా.. తన పార్టీ ప్రతినిధిని ఆ సమావేశానికి పంపించారు. పార్టీ పెట్టినప్పటి నుంచి సీఎం స్టాలిన్ లక్ష్యంగా, డీఎంకేను ఓడించడమే టార్గెట్‌గా విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తూనే ఉన్నారు హీరో విజయ్. స్టాలిన్‌ను విమర్శించడానికి ఉన్న ఏ ఒక్క అవకాశాన్నీ వదలుకోవడం లేదు. అలాంటిది.. ముఖ్యమంత్రి ఆహ్వానం పంపడం ఆలస్యం.. టీవీకే పార్టీ కూడా ఆ సమావేశానికి హాజరైంది. ఈ విషయంలో సీఎం స్టాలిన్ సాధించింది మామూలు సక్సెస్ కాదు. ఎవరూ ఊహించని విజయం. నిజానికి, ఈ విజయాన్ని స్టాలిన్ ఖాతాలో వేయడానికి కూడా లేదు. ఎందుకంటే.. తమిళ సెంటిమెంట్‌కు ఉన్న బలం అలాంటిది. ఏదైనా ఒక అంశం ఉద్యమ రూపం దాల్చితే.. దానికి మద్దతిస్తూ అన్ని పార్టీలూ కలిసి వస్తాయి. ఆమధ్య జల్లికట్టును నిషేధించాలన్నప్పుడు కూడా.. పార్టీలన్నీ తమ వైరాన్ని పక్కనపెట్టి మరీ కలిసి నడిచాయి. సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా సరే.. పార్లమెంట్ ద్వారా ఆర్డినెన్స్ తెచ్చుకునే దాకా పోరాటాలు చేశాయి అక్కడి పార్టీలు. అది కూడా.. అందరూ కలిసికట్టుగా పోరాడారు. హిందీ భాష విషయంలో తమిళులంతా ఏకతాటిపైకి వచ్చారు. ముగ్గులతో హిందీకి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. హిందీలో రాసి ఉన్న బోర్డులను తీసేస్తున్నారు. తమిళంపై బీజేపీకి ప్రేమ ఉంటే.. సెంట్రల్ గవర్నమెంట్ ఆఫీసుల నుంచి హిందీని తొలగించాలని ఛాలెంజ్ చేశారు.

సో, తమిళులకు, తమిళ భాషకు, తమిళ సంస్కృతికి, తమిళనాడుకు అన్యాయం జరుగుతోందని ఏమాత్రం అనిపించినా సరే.. పెద్ద ఉద్యమాలకు సిద్ధమైపోతారు. ఇప్పుడు కూడా అలాంటి ఉద్యమమే ఊపిరిపోసు కుంటోందా అని అనిపిస్తోంది తమిళ రాజకీయాలు చూస్తే. వారం రోజుల క్రితం తమిళనాడు క్యాబినెట్ సమావేశం ముగిసిన వెంటనే.. మీడియాతో మాట్లాడారు సీఎం స్టాలిన్. ఆ ప్రెస్‌మీట్‌లో నియోజక వర్గాల పునర్విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను తగ్గించి ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకునే కుట్ర జరుగుతోందని అన్నారు. దక్షిణ భారతదేశంలో ఒక్క తమిళనాడులో మాత్రమే ఎక్కువ లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 39 ఎంపీ స్థానాలు 31కి తగ్గొచ్చనేది సీఎం స్టాలిన్ చెబుతున్న లెక్క. అందుకే, నాగపట్నంలో డీఎంకే నేత ఇంట పెళ్లికి వెళ్లిన స్టాలిన్.. ఆలస్యం చేయకుండా పిల్లల్ని కనండి, వాళ్లకు తమిళ పేర్లు పెట్టండి అని ఆశీర్వదించి వచ్చారు. తమిళనాడులో వందకు పైగా రాజకీయ పార్టీలు ఉంటే.. అందులో యాక్టివ్‌గా ఉన్నవి 64 పార్టీలు. అందులో 56 పార్టీలు హాజరయ్యాయి. 64కి 56 పార్టీలు హాజరయ్యాయంటే.. వాళ్ల మధ్య ఏ స్థాయిలో ఐక్యత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మక్కల్ నీరుమయం అధ్యక్షుడు కమలహాసన్ కూడా సమావేశానికి వచ్చారు. పునర్విభజనలో 8 నియోజకవర్గాలకు కోతపెట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం స్టాలిన్ మాట్లాడారు. ఇక.. హీరో విజయ్ అయితే పెద్ద స్టేట్‌మెంటే రిలీజ్ చేశారు. రాబోయే జనగణన ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజిస్తామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

మరీ ముఖ్యంగా.. దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరిగినా.. ఏమాత్రం సహించేది లేదని క్లియర్ అల్టిమేటం ఇచ్చారు. కేంద్రం మాటకు కట్టుబడి.. 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రించిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఒకవేళ కాదుకూడదని కొత్త జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం.. అన్ని పార్టీలతో కలిసి ఉద్యమిస్తామని వార్నింగ్ ఇచ్చారు. అఖిలపక్ష సమావేశంలో కొన్ని కీలక తీర్మానాలు చేశారు.

ఒకటి.. 1971జనాభా లెక్కల ప్రకారమే డీలిమిటేషన్ జరగాలి. అలా జరిపే డీలిమిటేషన్ 30 ఏళ్ల పాటు అమల్లో ఉండాలి. రెండు.. తమిళనాడు ఎంపీలు, అఖిలపక్షంలోని పార్టీల ప్రతినిధులతో ఓ కమిటీ వేయాలి. మూడు.. దక్షిణాది రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని, ఆ పార్టీలతో కలిసి కేంద్రంపై పోరాటం చేయాలి. నాలుగు.. నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. ఐదు.. పునర్విభజన జరగడం లేదని ప్రధాని మోదీ నుంచే ప్రకటన వచ్చేలా పోరాడాలి. ఇవీ.. అఖిలపక్ష సమావేశంలో చేసిన తీర్మానాలు.. దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటించి, పార్టీల అధినేతలు, ముఖ్యనేతలతో చర్చిస్తారు. నియోజకవర్గాల పునర్విభజనతో తమిళనాడుతో పాటు దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ అన్యాయం జరుగుతుందన్న విషయాన్ని అందరితో చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తారు. ఇక తెలంగాణలో.. బీఆర్‌ఎస్ పార్టీ కేంద్రంపై పోరాడుతోంది. కానీ, ఈ విషయంలో స్టాలిన్ నాయకత్వాన్ని అంగీకరిస్తుందా అన్నదే ప్రశ్న. సీఎం రేవంత్‌రెడ్డి అధిష్టానం నిర్ణయాన్ని బట్టే నడుచుకుంటారు. కర్నాటక కాంగ్రెస్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇంతే. అక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీ జేడీఎస్ కూడా ఎన్డీయే పక్షమే. సో, కర్నాటక నుంచి ఎలాంటి సపోర్ట్ వస్తుందో ఇప్పుడే చెప్పలేం. ఇకపోతే.. కేరళ. నియోజకవర్గాల పునర్విభజనతో కేరళలో ఒక్క సీటు కూడా పెరగదు అనే విశ్లేషణలు ఉన్నాయి. అంతమాత్రాన.. సీఎం స్టాలిన్ నాయకత్వంలో అక్కడి పార్టీలు నడుస్తాయా అనేది చూడాలి. ఇప్పటికే, ఎన్డీయేకి వ్యతిరేకంగా ఇండీ కూటమి ఉంది. ఇప్పుడు.. దక్షిణాదిన అలాంటి కూటమిని అంగీకరిస్తారా అనేది పెద్ద ప్రశ్న. కేంద్రమంత్రి అమిత్‌షా ఓ భరోసా కూడా ఇచ్చారు. సీఎం స్టాలిన్ చెబుతున్నట్టు తమిళనాడులో ఒక్క ఎంపీ సీటు కూడా తగ్గబోదని హామీ ఇచ్చారు.

అయినా సరే.. సీట్లు తగ్గుతున్నాయంటూ అఖిలపక్షం పెట్టారు సీఎం లెక్కన యూపీ అండ్ బిహార్ రాష్ట్రాల్లోనే 222 సీట్లు ఉంటే.. దక్షిణాదిలో ఉండే అన్ని ఐదు రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లే ఉంటాయనేది ఓ లెక్క. రేపొద్దున సరిగ్గా ఇదే జరగబోతోందంటున్నారు సీఎం స్టాలిన్. ఈ ప్రాతిపదకనే తమిళనాడులో 8 ఎంపీ సీట్లు తగ్గుతాయంటున్నా రు. అయితే.. డీలిమిటేషన్‌కు మరో ప్రతిపాదన కూడా ఉంది. మొత్తం లోక్‌సభ సీట్లను 888కి పెంచుతారనేది బయట వినిపిస్తున్న టాక్. దాని ప్రకారం.. తాజాగా లెక్కించే జనాభాను 888తో భాగించి, అలా వచ్చిన సంఖ్యను ఒక లోక్‌సభ స్థానానికి కావాల్సిన సగటు జనాభాగా లెక్కిస్తారు. ఆ సంఖ్యతో ఒక రాష్ట్ర మొత్తం జనాభాను భాగించి లోక్‌సభ స్థానాల సంఖ్యను నిర్ధారిస్తారు. సో, ఈ ప్రాతిపదికన ఎంపీ సీట్లు పెరగొచ్చు, లేదా తగ్గొచ్చు. బీజేపీ వాదన కూడా ఇదే. తాజా జనాభా లెక్కల ప్రకారం.. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు. బీజేపీ వర్షన్ ప్రకారం.. సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కాని, ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే.. ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలాచాలా తక్కువ. ఓవరాల్‌గా.. డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే.. ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకో వడం లేదు.

కారణం.. చాలా సింపుల్. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ఎన్నికలకు ఒక అంశం కావాలి. అందుకే, హిందీని, డీలిమిటేషన్‌ను ఎన్నికల అస్త్రంగా తీసుకుందని మిగిలిన రాష్ట్రాలు, పార్టీలు భావించి ఉండొచ్చు. బహుశా.. తమ పార్టీని ఓడించడానికి మిగిలిన పార్టీలకు బీజేపీ బ్యాక్ ఎండ్ సపోర్ట్ చేస్తోందనే అంచనాలో ఉందేమో.. హిందీ, డీలిమి టేషన్ ఇష్యూలపై చాలా సీరియస్‌గా వెళ్తోంది డీఎంకే. అటు.. తమిళనాట ఎన్నికలు బీజేపీకి కూడా ముఖ్యమే కాబట్టి.. సెంటిమెంట్‌కు భంగం కలగకుండా ఆ పార్టీ ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

## పేదరిక నిర్మూలన లక్ష్యంగా స్వర్ణాంధ్ర పి-4కు అనుగుణంగా అభిప్రాయ సేకరణ

విజయవాడ:సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర అ 2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు జీరో పావర్టీ-పీ4 విధానం అమలుకు కసరత్తు జరుగుతోందని.. ఈ ప్రయాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రఅ2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన పేదరికం నిర్మూలనం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనుందని.. ప్రభుత్వం, దాతలు, ప్రజాభాగస్వామ్యంతో పేదరికం లేని సమాజం లక్ష్యంగా ఈ పీ4 విధానం అమలుకానుందని వివరించారు. ముఖ్యంగా యువతకు జ్ఞానం, నైపుణ్యాలు అందించడం, ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు, సుస్థిర ఉపాధి అవకాశాల సృష్టి, వృద్ధికి దోహదం చేసే మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించేందుకు ఇది తోడ్పడుతుందన్నారు. సమాజం నుంచి పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు తోడు సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయడం పీ4 విధానమని పేర్కొన్నారు.

# నెలా నెలా చెల్లిస్తాం



**హైదరాబాద్,తెలంగాణ దిశ:**ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చింది. ప్రజలకు మాత్రమే కాదు.. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా అనేక వరాలు ప్రకటించింది. అధికారంలోకి వచ్చి ఈ ఏడాది దాటిపోయినప్పటికీ హామీల గురించి ప్రభుత్వం పెద్దగా దృష్టి సారించినట్టు కనిపించలేదు. ప్రతినెల ఒకటో తారీకు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నప్పటికీ? మిగతా వాటి విషయంలో మాత్రం ప్రభుత్వం ఆ తరహాలో ఉదారత చూపించలేదు.ప్రతినెల ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు.. అంతకుముందు ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ప్రభుత్వపరంగా రావాల్సిన బెనిఫిట్స్ పెండింగ్లో ఉన్నాయి. దాదాపు ఇవి ఎనిమిది వేల కోట్ల వరకు ఉంటాయని తెలుస్తోంది. తమకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇక ఉద్యోగులు తమకు రావాల్సిన బిల్లుల మంజూరు చేయాలని సంబంధిత ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రెజరీ ల మీద ప్రభుత్వం అనధికారిక ఆంక్షలు విధించడంతో బిల్లులు మంజూరు చేయలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు.. విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వంపై నిరసన స్వరం వినిపించడం మొదలుపెట్టారు. విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఈ విషయాన్ని భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీ ప్రముఖంగా ప్రస్తావిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. దీంతో కీలక నిర్ణయం తీసుకుంది. పెండింగ్ బిల్లులు.. బకాయిల గురించి రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఉద్యోగుల జేఏసీ ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ముందు ఏకరవు పెట్టింది. ఈ సందర్భంగా వాళ్ల సమస్యలను భట్టి సావధానంగా విన్నారు. " పెండింగ్ బిల్లులు అలాగే ఉన్నాయి. పదవి విరమణ చేసిన ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. మిగతా బిల్లులు కోసం ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఉదారత చూపించాలి. బిల్లులు మంజూరు కాకపోవడంతో ఉద్యోగులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని" ఉద్యోగుల జేఏసీ నాయకులు భట్టి విక్రమార్క ఎదుట వాపోయారు. వారు చెప్పిన విషయాలను విన్న భట్టి విక్రమార్క.. గుడ్ న్యూస్ చెప్పారు. " మాది స్నేహపూర్వక ప్రభుత్వం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు మాకు తెలుసు. ఎన్నికల ముందు మేము ఇచ్చిన హామీలు గుర్తుకే ఉన్నాయి. వాటిని అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాస్త ఇబ్బందికరంగా ఉంది. అయినప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో రాజీపడేది లేదు. వచ్చే ఏప్రిల్ నుంచి ప్రతినెల 500 నుంచి 600 కోట్ల చొప్పున ఉద్యోగులకు సంబంధించిన 8,000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తాం. ఇకపై కొత్త బకాయిలు లేకుండా చూస్తాం. ఉద్యోగులు బకాయిల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఆర్థికేతర విషయాలను సబ్ కమిటీలో చర్చించి పరిష్కరిస్తాం. ఉద్యోగుల సంబంధించిన ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తాం. ఉద్యోగుల నియామక ప్రక్రియలలో ఎటువంటి ఆలస్యం లేకుండా చూస్తాం. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తామని" భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దీంతో ఉద్యోగుల జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కొంతకాలంగా ప్రభుత్వంపై ఉద్యోగులు ఆగ్రహంగా ఉన్న నేపథ్యంలో.. భట్టి విక్రమార్క చేసిన ప్రకటన వారిలో సంతోషాన్ని నింపుతోంది

# అండర్ గ్రౌండ్ టన్నెల్ సాధ్యమా?



**మహబూబ్ నగర్,తెలంగాణ దిశ:** కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. రోడ్లు ఉంటే అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతో రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు వెచ్చిస్తోంది. ఇప్పటికే వేల కిలోమీటర్ల నిర్మాణం జరిగింది. తాజాగా తెలంగాణలో భూగర్భ మార్గం నిర్మాణంపై దృష్టి పెట్టింది.నుంచి శ్రీశైలం వరకు ప్రస్తుతం ఉన్న రహదారి సుమారు 213 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ మార్గంలో ప్రయాణ సమయం సాధారణంగా 5 నుంచి 6 గంటలు పడుతుంది. ఈ రహదారి నల్లమల్ల అడవులు, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గుండా వెళుతుంది, ఇక్కడ రాత్రి 9 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు రాకపోకలు నిషేధించబడతాయి. ఈ పరిమితులు, రహదారి పరిస్థితులు. భద్రతా సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈ మార్గాన్ని మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.మార్గంలో ఒక భూగర్భ మార్గం నిర్మించే ఆలోచన గురించి చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. అయితే, ఈ ఆలోచన వెనుక ఉన్న కొన్ని సాధ్యమైన కారణాలు ఇలా ఉన్నాయి.: భూగర్భ మార్గం ద్వారా దూరం మరియు సమయం గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత 5?6 గంటల ప్రయాణం 3?4 గంటలకు తగ్గే అవకాశం ఉంది.నల్లమల్ల అడవుల్లో వన్యప్రాణులు, రాత్రి పూట రాకపోకల నిషేధం వంటి సమస్యలను నివారించవచ్చు.పర్యాటకం, కనెక్టివిటీ: శ్రీశైలం ఒక ప్రముఖ పుణ్యక్షేత్రం కావడంతో, ఈ మార్గం ద్వారా పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.: అడవుల గుండా రహదారులు విస్తరించడం కంటే భూగర్భ మార్గం పర్యావరణానికి తక్కువ హాని కలిగించవచ్చు.

భూగర్భ మార్గంతోపాటు, హైదరాబాద్?శ్రీశైలం మార్గంలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ ఎలివేటెడ్ కారిడార్ 62 కిలోమీటర్ల పొడవుంటుందని, దీని నిర్మాణ వ్యయం సుమారు రూ. 7,700 కోట్లుగా అంచనా వేయబడింది. ఈ ప్రాజెక్ట్లో ఒక ఐకానిక్ బ్రిడ్జ్ కూడా భాగంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ రెండు ప్రతిపాదనలు (భూగర్భ మార్గం మరియు ఎలివేటెడ్ కారిడార్) ఒకదానికొకటి పూరకంగా లేదా ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతున్నాయా అనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు.భూగర్భ మార్గం నిర్మాణం అనేది సాంకేతికంగా సవాలుతో కూడుకున్నది. నల్లమల్ల కొండలు, భౌగోళిక పరిస్థితులు దీన్ని సంక్లిష్టంగా మార్చవచ్చు.ఎలివేటెడ్ కారిడార్కే రూ. 7,700 కోట్లు అంచనా వేస్తుంటే, భూగర్భ మార్గం ఖర్చు ఇంకా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇటువంటి పెద్ద ప్రాజెక్టులకు సంవత్సరాల సమయం, పర్యావరణ అనుమతులు, భూసేకరణ వంటివి అవసరం. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు భూగర్భ మార్గం ఒక సాహసోపేతమైన ఆలోచనగా ఉన్నప్పటికీ, ఇది ఇంకా ప్రణాళిక దశలోనే ఉంది. ప్రస్తుతానికి, ఈ మార్గంలో ప్రయాణం కోసం జాతీయ రహదారి 765 రహదారి మాత్రమే అందుబాటులో ఉంది.

## ఫ్రీ బస్సు పథకం.. జిల్లాకే పరిమితం

నెల్లూరు, : కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం పై ఇచ్చిన మాటను తప్పనుందా?, తెలంగాణ లో ఈ పథకం కారణంగా ప్రభుత్వం పై తీవ్రమైన నెగిటివిటీ రావడాన్ని చూసి , మెల్లగా ఈ పథకానికి పంగనామాలు పెట్టే ప్రయత్నం చేస్తుందా?, నేడు మంత్రి గుమ్మడి సంధ్య రాణిశాసన మండలి లో చెప్పుకొచ్చింది. ఆమె మాట్లాడుతూ 'ఉచిత బస్సు పథకం ఏ జిల్లాకు సంబంధించిన మహిళలు, ఆ జిల్లాలో పర్యటించడానికి మాత్రమే. ఒక జిల్లా నుండి మరో జిల్లాకు పర్యటించడానికి కాదు, అలా మేము ఎప్పుడూ చెప్పలేదు' అంటూ ఆమె చెప్పుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇలా చేయలేదు. మహిళలకు తెలంగాణ లో ఒక చోట నుండి మరో చోటకు ఎక్కడికి వెళ్లినా ఉచితమే. దీని వల్ల లాభాలు కంటే నష్టాలే ఎక్కువ జరిగాయి. ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయి.అందుకే పథకం ఎప్పటి నుండి అమలు చేయబోతున్నారు అనే దానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ ఈ పథకం పై ప్రభుత్వం విధి విధానాలు ఎలా ఉండబోతుందో ఈరోజు మంత్రి వ్యాఖ్యలతో అర్థం అవుతుంది. సూపర్ 6 లో ప్రస్తుతం సామజిక పెన్షన్ పెంపు, ఉచిత గ్యాస్ పథకాలు అమలు అయ్యాయి. మిగిలిన పథకాలలో అత్యంత కీలకమైన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటివి మే నెల నుండి ప్రారంభించబోతున్నట్టు ఇప్పటికే అసెంబ్లీ లో పలు మార్లు కూటమి నేతలు అధికారికంగా ప్రకటించారు. మరి ఎంతమేరకు ఈ పథకాలను అమలు చేస్తారు?, ఇచ్చిన మాట మీద నిలబడుతారా లేదా అనేది చూడాలి. ఆరు నెలలు జనాలు కూడా ఈ పథకాల గురించి అడగలేదు. కొత్త ప్రభుత్వం కదా, కాస్త సర్దుకోవాలి అనే ఉద్దేశ్యంతో ఉన్నారు. కానీ ఆరు నెలల తర్వాత ఈ పథకాలు గురించి అడగడం మొదలు పెట్టారు, జనాల్లో నెగెటివిటీ పెరిగింది.ఉచిత బస్సు ప్రయాణం పై ప్రభుత్వం మీద గట్టి ఒత్తిడి జనాలు చేయడం లేదు కానీ, 'తల్లికి వందనం' పథకం పై మాత్రం చాలా గట్టి ఒత్తిడి చేస్తున్నారు. ఎందుకంటే మాజీ సీఎం జగన్, ప్రభుత్వాన్ని స్థాపించిన ఆరు నెలలకు ఈ పథకాన్ని ప్రారంభించాడు. కానీ కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు దాటి 9 వ నేలలోకి అడుగుపెడుతుంది. బడ్జెట్ లో ఈ పథకానికి 9 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించారు. మే నెలలో ఒక కుటుంబం లో ఎంతమంది అమ్మాయిలు ఉంటే అంత మందికి 15 వేల రూపాయిలు ఇస్తామంటూ చెప్పుకొచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తే కూటమి కి తిరుగు ఉండదు. చేయకపోతే మాత్రం ఘోరమైన నెగటివిటీ ని ఎదురుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రమైన నెగటివిటీ ఉందని రీసెంట్ గా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా అందరికీ అర్థమైంది, కూటమి ప్రభుత్వం ఆ స్థాయికి వెళ్లకుండా జాగ్రత్త పడుతుందో లేదో చూడాలి.



## ప్రకృతి ఒడిలో వట్టెం వెంకటేశ్వర స్వామి

బిజినేపల్లి: నాగర్కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని వట్టెం అడ్డగట్టుపై ప్రకృతి బడిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న వేంకటేశ్వర స్వామి ఆలయం1978-1981 మధ్య కాలంలో గుడ్లనర్వకు చెందిన నర్సింహారావు వట్టెం శివారులోని అడ్డగట్టుపై కుసుమ,హరినాథ్ ఆశ్రమం నిర్మించుకొని కొండపై వెంకన్న ఆలయాన్ని నిర్మించా లని కోరుకున్నాడు.పురాతన విగ్రహాన్ని ఆసరాగా చేసుకొని ఆలయ నిర్మాణాన్ని పూర్తిచేయాలని సంకల్పించుకున్నారు. వట్టెం గ్రామస్తులైన సందడి రంగా రెడ్డి 1983లో సివిల్ ఇంజినీర్ గా పనిచేసి ఆనం తరం వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించాలనే కోరిక ఉండేది.కాగా1983లో వేంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టారు.1985 నుంచి రంగారెడ్డి శేష జీవితమంతా భగవంతుడి సేవ కోసం అంకితం చేశారు.1986, మేలో వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.అప్పటినుంచి ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ పేదల తిరుపతిగా పేరుగాంచింది.1988లో ఆలయ ప్రాంగ ణంలో కల్యాణమండపాన్ని నిర్మించారు. 1994లో నాటి ముఖ్యమంత్రి కోట్ల విజయాస్కరెడ్డి ధ్యానమందిరానికి శంకుస్థాపన చేశారు.అనంతరం వరాహస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేశారు.1999 లో నాగర్ కర్నూలు చెందిన సుబ్బారెడ్డి వాస ఈశ్వరయ్య హకీం మురళి సహకారంతో నిత్యాన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేశారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఆంజనేయుడు, గరుడపక్షి విగ్ర హాలు,వసతిగృహాలు, రోడ్లు,రేకులషెడ్లు నిర్మించారు.2021లో రామానుజాచార్యుల విగ్రహాన్ని అనంత నర్సింహారెడ్డి,సుకన్య ఆర్థికసాయంతో ఏర్పాటు చేశారు.మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నిధులతో గోశాల, శ్రీకృష్ణ, గోమాత విగ్రహాలను ఏర్పాటు చేశారు. అలాగే అద్దాలమేడ, ధ్యాన మందిరం, ముఖద్వారం నిర్మించారు. 1999లో 12ఏండ్లకు ఒకసారి పుష్కరో త్సవం నిర్వహించారు. 2011లో ద్వితీయ పుష్కరోత్సవాన్ని నిర్వహించారు.

## కన్నడ మంత్రికి రన్యారావుతో లింక్..?

బెంగళూరు : బంగారాన్ని అక్రమంగా రవాణా చేస్తూ నటి రన్యా రావు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కర్ణాటక అసెంబ్లీలో రచ్చ రచ్చ జరిగింది. అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయిన నటి రన్యా రావు వెనుక ఉన్న మంత్రి ఎవరే విషయంపై తీవ్ర కలకలం రేగింది. ఆమె వెనుక ఉన్నది ఎవరో బహిర్గతం చేయాలంటూ సభలోని బీజేపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో కొద్ది సేపు తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. ఈ కేసు గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని హోంమంత్రి చెప్పడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మండిపడ్డారు. నటి రన్యా రావు కేసుకు సంబంధించి, బంగారం స్మగ్లింగ్ వెనుక ఉన్న మంత్రి ఎవరు? అని బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సభలో ప్రశ్న లేవనెత్తారు. అయితే ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హోంమంత్రి పరమేశ్వర తనకు తెలియదని చెప్పడంతో ఒక్కసారిగా సభలో వివాదం చెలరేగింది. అయితే సభలో మంత్రి ఎవరో చెప్పకపోయినా.. బంగారం అక్రమ రవాణా వెనుక బడా నేత ఉన్నట్లు సమాచారం. ఆదివారం ఈ కేసు వెనుక మంత్రి ఉన్నారని బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం కూడా ఇదే అంశం సభలో లేవనెత్తడంతో గందరగోళం చోటు చేసుకుంది. అసెంబ్లీ జీరో అవర్ సందర్భంగా ఈ అంశాన్ని లేవనెత్తిన కర్కల బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, బంగారం అక్రమ రవాణాకు పోలీసులే ప్రోటోకాల్ ఇచ్చారని అనుమానం వ్యక్తం చేశారు. దీని వెనుక మంత్రి ఎవరో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. దీనిపై హోంమంత్రి పరమేశ్వర్ స్పందిస్తూ.. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని అన్నారు.ఈ కేసు గురించి మీకు ఎంత తెలుసో, తమకూ అంతే తెలుసని అన్నారు.

# బీసీ హాస్టళ్లకు మహర్దశ..

**ఖమ్మం,తెలంగాణ దిశ:** ఖమ్మం జిల్లాలో బీసీ విద్యార్థులకు మహర్దశ పట్టనుంది. శిథిలావస్థలో ఉన్న బిసి వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో నూతన భవనాల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ భవనాలను మంజూరు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో భవనానికి రూ. 3 కోట్ల చొప్పున మొత్తం మూడు భవనాలకు రూ. 9 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.ఒక్కో భవనాన్ని అత్యాధునిక హంగులతో నిర్మించనున్నారు. ఖమ్మం నియోజకవర్గంలో శిథిలావస్థలో ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిది. హాస్టల్స్ శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు విద్యార్థుల అవస్థలను గమనించిన మంత్రి నూతన భవనాలకు ప్రభుత్వానికి పలుమార్లు ప్రతిపాదనలు పంపారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు ఖమ్మం నియోజకవర్గంలో మూడు బీసీ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. తొమ్మిది కోట్ల వ్యయంతో ఈ మూడు భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రఘునాథపాలెం మండలం వి. వెంకటాయ పాలెంలో బిసి బాయ్స్ హాస్టల్స్, ఖమ్మం నగరంలోని ముస్తఫా నగర్ లో గల బీసీ బాయ్స్ హాస్టల్-1, ఖమ్మం నగరంలోని జహీర్ పురాలోని బీసీ బాయ్స్ హాస్టల్-2 కు నూతన భవనాలు మంజూరయ్యాయి. ఈ మూడు భవనాలను ఆధునిక హంగులతో సరికొత్త సాంకేతిక పద్ధతులతో నిర్మించనున్నారు. వీటి నిర్మాణానికి

మంత్రి తుమ్మల త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. నూతన భవనాల నిర్మాణంతో బీసీ విద్యార్థులకు కష్టాలు తీరనున్నాయి. ఇప్పటికే నూతన మెనూ తో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సాంకేతిక హంగులతో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీటి నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు చేస్తున్నారు. బీసీ విద్యార్థుల అభ్యున్నతికి ప్రగతి బాటలు వేసేలా మంత్రి 'తుమ్మల'కృషి చేయనున్నారు.

## భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

**తిరుపతి,తెలంగాణ దిశ:** పెళ్లకూరు మండలం టెంకాయతోపు గుర్రపుతోటలో దారుణం జరిగింది. భార్య లక్ష్మిప్రియను అతి కిరాతకంగా స్క్రూడ్రైవర్తో భర్త హేమంత్ పొడిచాడు. లక్ష్మిప్రియ కేకలు విని స్థానిక యువకులు అక్కడికి చేరుకోవడంతో భర్త హేమంత్ పరారయ్యాడు. శ్రీ కాళహస్తి కి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు కడప జిల్లా రైల్వే కోడూరు చెందిన లక్ష్మి ప్రియ ను ప్రేమించి పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. హేమంత్ కుమార్ పెళ్లైన కొద్ది రోజుల నుండే లక్ష్మి ప్రియాను కట్నం డబ్బులు కోసం వేధించడం మొదలుపెట్టాడు. పలుమార్లు లక్ష్మిప్రియపై దాడి చేసి కట్నం డబ్బులు తెస్తావా తేవా లేకుంటే నేను ఇంట్లో నుంచి తరిమేస్తానని కొట్టడంతో తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి అక్కడే ఉంటుంది.వివాహమైన సంవత్సరానికి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మిప్రియపైభర్త హేమంత్ కుమార్ అనుమానం పెంచుకున్నాడు. నాలుగు నెలల క్రిందట భార్య వద్దకు వెళ్లి నిన్ను బాగా చూసుకుంటాను నాతో వచ్చేయి మనం వేరు కాపురం ఉందామని చెప్పి కాళహస్తిలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో రెండు రోజుల క్రితం భార్యభర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్యపై దాడి పాల్పడ్డాడు.దాడిలో గాయపడిన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మబలికించి పెళ్లకూరు మండలం టెంకాయతోపు వద్దకు తీసుకు వచ్చి ఆ మహిళపై అత్యంత కిరాతకంగా స్క్రూడ్రైవర్తో పొడిచి కత్తితో దాడి చేశాడు. దాడి చేస్తున్న సమయంలో అటుగా వెళుతున్న నలుగురు యువకులు గమనించి ఆ మహిళను కాపాడారు. ఈ క్రమంలో నిందితుడు హేమంత్ అక్కడి నుంచి పరారైయ్యాడు. ప్రేమించి నమ్మబలికి ప్రేమ వివాహం చేసుకున్న ఆ మహిళపై అత్యంత కిరాతకంగా దాడి చేయడంతో ప్రస్తుతం ఆస్పత్రిలో ఆ మహిళ చికిత్స పొందుతుంది.

# ప్రశ్నార్థకంగా మారిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు!

**నాగర్ కర్నూలు,తెలంగాణ దిశ:**దక్షిణ తెలంగాణాలో పాలమూరు, నల్గొండ జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు త్రాగునీరు అందించే బహుళార్ధ సాధక ప్రాజెక్ట్ ఎస్ ఎల్ బి సి (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ మార్గం) భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారింది. పద్దెనిమిది రోజుల క్రితం టన్నెల్ కూలిన ప్రమాద ఘటనలో ఒక మృతదేహం వెలికి తీయగా మరో ఏడుగురి ఆచూకీ ఇప్పటికి లభించలేదు. కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు సంయుక్తంగా అత్యాధునిక సాంకేతికత వినియోగించి రెస్క్యూ చర్యలు చేపట్టినప్పటికి ఆశించిన ఫలితం రావడం లేదు.ఈ దుర్గటన పై ప్రజలు, ప్రతిపక్షాలనుండి భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నాగర్కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్లో ఇటీవల జరిగిన ప్రమాదం రాష్ట్రాన్ని తీవ్రగ్భ్రాంతికి గురి చేసింది. ఫిబ్రవరి 22, 2025న ఉదయం 8:30 గంటల సమయంలో టన్నెల్ పైకప్పు కూలిపోవడంతో ఎనిమిది మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు.ఈ ఘటనపై ప్రభుత్వం, విపత్తు స్పందన బలగాలు, సైన్యం, సింగరేణి సంస్థలు తక్షణ చర్యలు చేపట్టాయి. సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు ఈ ఘటనపై తమ స్పందనను భిన్నంగా వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయక చర్యలను ప్రారంభించింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాలు శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.టన్నెల్లో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగాబయటకు తీసుకురావడానికిఅన్ని విధాలాప్రయత్నాలు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుండి ఎన్డీఆర్ఎఫ్, నేవీ, జి పి ఆర్, సింగరేణి,స్పెషల్ డాగ్ స్కాడ్ ఇతర సాంకేతిక బృందాలను కేంద్రమంత్రి ఆదేశాలతో రప్పించారు.నిరంతర రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నప్పటికి టన్నెల్ లో కురుకుపోయిన మట్టి, బురద, నీటి ఉట ల కారణంగా సహాయక చర్యలకు అడ్డంకి గా మారింది.

విపక్షాల స్పందన: ప్రతిపక్ష పార్టీలు ఈ ఘటనపై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. భారత రాష్ట్ర సమితి (ఃఖీా) నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని, ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఈ ఘటనపై తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల కుటుంబాలు వారి కుటుంబ సభ్యులను సురక్షితంగా తిరిగి తీసుకు వచ్చేందుకు ప్రార్ధనలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రజలు సహాయక చర్యలను వేగవంతం చేయాలని,ప్రమాదానికి కారణమైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇప్పుడున్న పరిస్థితి: ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ఘటన లో ప్రస్తుతం సహాయక చర్యలు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి.టన్నెల్లో మట్టి, బురద, నీరు భారీగా చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు సొరంగంలో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు ప్రత్యేక వ్యూహాలతో పనిచేస్తున్నాయి. టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా డామేజ్ అయ్యింది, ఇది సహాయక చర్యలను మరింత క్లిష్టతరం చేసింది.ఈ ప్రమాదం కారణంగా ప్రాజెక్ట్కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది.ప్రాజెక్ట్ భవిష్యత్తు పై నీలి నీడలు కమ్ముకున్నాయి. టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు

వివిధ రాష్ట్రాలకు చెందినవారు. ప్రభుత్వం వారి సురక్షిత రక్షణకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే జిపియర్, డాగ్ స్కాడ్, ర్యాట్ మాన్ హోలర్స్, సింగరేణి, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాల సహాయంతో ఒక మృత దేహాన్ని వెలికి తీశారు. మిగిలిన వారి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ తెగిపోవడం,నీరు, మట్టి, బురద చేరడం సహాయక చర్యలకు ప్రధాన ఆటంకాలుగా నిలిచాయి. ఈ ప్రమాదం రాష్ట్రంలోని ప్రాజెక్ట్ ల భద్రతా ప్రమాణాలపై చర్చను రేకెత్తించింది. ప్రభుత్వం, రెస్క్యూ బృందాలు, సైన్యం, సింగరేణి సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. కానీ ఆశించిన ఫలితం మాత్రం దక్కలేదు.


# ఈఎస్ఐ మందులు పక్కదారి..?



**కరీంనగర్,తెలంగాణ దిశ:** ఈఎస్ఐ ఆస్పత్రిలో రోగులకు ఇవ్వాల్సిన మందులను అక్రమంగా కరీంనగర్‌లోని ఓ మెడికల్ దుకాణంలో విక్రయిస్తుండగా అధికారులు ప ట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆసిఫాబాద్ కుమురం భీం జిల్లాలోని సిర్పూర్ కాగజ్‌నగర్‌లో ఉన్న ఈఎస్ఐ ఆస్పత్రి ఉద్యోగి ఈ అక్రమానికి పాల్పడ్డారు. ఈయన వాహనంలో రూ.4.87లక్షల విలు వైన అయిదు రకాల మందులను మూడు రోజుల కిందట కరీంనగర్‌కు తీసుకొచ్చారు. రహస్యంగా కరీంనగర్ ఉస్మాన్‌పురలో ఉన్న ఓ మెడికల్ దుకాణంలో విక్రయిస్తుండగా ఔషధ నియంత్రణాధికారులు పట్టుకున్నారు. కొనుగోలు చేస్తున్న వ్యాపారిపై కేసు నమోదు చేశారు. వాహనంతోపాటు దొడ్డిదారిన విక్రయిస్తున్న ఔషధాలను స్వాధీనం చేసుకుని న్యాయస్థానానికి అప్పగించారు. వీటిని విక్రయిస్తున్న ఉద్యోగిపైచర్యలు తీసుకోవాలని కోరు తూ ఈఎస్ఐ సంయుక్త సంచాలకుడికి ఔషధ నియంత్రణ శాఖ డీజీ లి ఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాలతో ఆయనపై చర్యలు ఉండేఅవకాశముంది. ఇంత పెద్ద మొత్తంలో ఔషధాలు పట్టుపడిన తీరుని అధికారులు సవాలుగా తీసుకుంటు న్నారు.గతంలోనూ ఇదే విధంగా పలుచోట్ల విక్రయించి ఉంటారనే అను మానంతో ఈ సంఘటనపై మరింత లోతుగా విచారణ చేస్తున్నారు. పట్టుబడిన వ్యక్తుల నుంచి వాంగ్మూలాలు తీసుకోవడంతోపాటు వీరికి వచ్చిన సమాచారం ఆధారంగా పలుదుకాణాలపైకడా నిఘాపెట్టినట్లు తెలుస్తోంది.కరీంనగర్ ఔషధ నియంత్రణశాఖ సహాయ సంచాలకులు ఎం.శ్రీనివాసులునేతృత్వంలోని సిబ్బంది ఈఅక్రమరవాణాపై కొన్ని రోజులు గానిఘా పెట్టినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వ్యక్తులు ఇచ్చిన సమాచారంతో సి ర్పూర్ కాగజ్‌నగర్ నుంచి కరీంనగర్ వాహనాన్ని రహస్యంగా అనుసరిస్తూ ఫార్మసిస్టు సహా కొనుగోలుదారును పట్టుకున్నారు.

# తెరపైకి రాష్ట్రీయ రహదారి ప్రతిపాదన..!

**మణుగూరు,తెలంగాణ దిశ:** బూర్గంపాడు-ఏటూరునాగారం రోడ్డును రాష్ట్రీయ రహదారిగా మార్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలోనే ప్రతిపాదన లు పంపి సర్వే చేసినా ప్రయత్నాలు ఫలించలేదు. కొత్తగా అంశం తెరపైకి వచ్చింది. భద్రాచలం క్రాస్‌రోడ్ నుంచి ఏటూరునాగారం వరకు సుమారు 92.9 కి.మీ రహదారిని రాష్ట్రీయ రహదారిగా మార్చను న్నారు. ప్రస్తుతం ఇది కోర్ రహదారిగా ఉంది. నాలుగు వరుసలుగా మార్చే అంశంపై ఆర్‌అండ్‌బీ శాఖ నివేదికలు పంపింది. ప్రధాన రహదారిపై రోజుకి 1,500 పైగా వాహనాలు తిరిగితే రాష్ట్రీయ రహదారిగా మార్చే అవకాశం ఉంది. బూర్గంపాడు-ఏటూరునాగారం రహదారిపై అంతకుమించి వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ప్యాసింజర్ కార్ యూనిట్స్(పీసీయూ) 12450, కమర్షియల్ వాహనాలు 2943 తిరుగుతున్నట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఎంతో సౌలభ్యం.. నాలుగు వరుసల రహదారిగా మార్చితే ఎంతో సౌలభ్యం ఉంటుంది. సూర్యాపేట-హైదరాబాద్ రహదారిని జాతీయ రహదారిగా మార్చటం తో, హైదరాబాద్ వెళ్లే వాహనాలు ఏటూరునాగారం మీద నుంచి కాకుండా సూర్యాపేట నుంచి వెళ్తున్నాయి. నాలుగువరుసల రహదారిగా మార్చితే ఇతర ప్రాంతాలకు చెందిన వాహనాలు బూర్గంపాడు-ఏటూరునాగారం రహదారి మీదుగా వెళ్తాయి. దీంతో అశ్వాపురం, మణుగూరుతోపాటు



ములుగు జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలు అభివృద్ధి కానున్నాయి. రానున్న రోజుల్లో సీతమ్మసాగర్ ప్రాజెక్ట్‌పై పర్ణశాల వెళ్లేందుకు వంతెన నిర్మిస్తున్నారు. ఈ నేపథ్యంలో నాలుగు వరుసల రహదారి మంజూరైతే అశ్వాపురం మీదుగా పర్ణశాల వెళ్లే వారి సంఖ్య గణనీయంగా పెరగనుంది. ఏటూరునాగారం రహదారిని నాలుగు వరుసల రహదారిగా మార్చేందుకు ప్రతిపాదనలు పంపాం. వాహనాల లెక్క ఇచ్చాం. గతంలో సర్వే చేసినా ఎటువంటి ముందడుగు లేదు.

# శిథిలావస్థకు రక్షణ గోడలు..



అనంతగిరి: ఎత్తయిన కొండలు..పచ్చని చెట్లు..ఆహ్లాదంకలిగించే ఘాట్ రోడ్డు ప్రయాణం.. అదిఒకప్పటి మాట.. నేడు పరిస్థితిభిన్నంగా మారింది. ప్రస్తుతం అరకులోయ ఘాట్‌రోడ్డు ప్రయాణమంటే వాహనదారులు హడలిపోతున్నారు. ఎక్కడికక్కడ రక్షణ గోడలు శిథిలమై ప్రయాణానికి రక్షణ లేకుండా పోయింది. ఓహెచ్‌సీ కేబులు ఏర్పాటుకు రోడ్డును ఆనుకుని తవ్వినగోతుల కారణంగా రక్షణ గోడలు పూర్తిగా పడిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఇరువైపులా రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మన్యం అందాలను తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, దేశాలనుంచి పర్యాటకులు ఘాట్‌రోడ్డుమార్గంలోనే అరకులోయ చేరుకునేందుకు మొగ్గు చూపుతుంటారు. ఎస్.కోట నుంచిఅరకు వరకు 60కిలోమీటర్లు ఎత్తయిన కొండలనడుమఘాట్‌రోడ్డు ప్రయాణం సాగుతుంది. ఘాట్‌రోడ్డు అధ్వానంగా మారడంతో పర్యాట కులు భయాందోళన చెందుతున్నారు. గతంలో అరకు-విశాఖ ప్రధాన రహదారిఆర్‌అండ్‌బీ శాఖపరిధిలో ఉండేది. ప్రస్తుతం జాతీయ రహదారు ల సంస్థకు పరిధిలోకి మారింది. ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నప్పుడు ఈ రోడ్డు నిర్వహణను కాంట్రాక్టర్‌కు అప్పగించి ఆ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసేవారు. ఆరేళ్ల క్రితం నేషనల్ హైవే సంస్థకు అప్పగించడం తో ఆర్‌అండ్‌బీ శాఖ పూర్తిగా పట్టించుకోవడం మానేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు,రక్షణ గోడలు పూర్తిగా అధ్వానంగా తయారయ్యాయి. అనంతగిరి మండలంచిలకలగెడ్డ నుంచి అరకులోయ వరకు ఎనిమిది హెయిర్ పిన్‌బెండ్ ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. మలుపుల వద్ద ఇటీవలే జరిగిన ప్రమాదాలకు రక్షణగోడలు పూర్తిగాపడిపోయాయి. పెద్దవాహనాలు మలుపుల వద్దభయం భయంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తైడ-శివలింగపురం మధ్యలో గలహెయిర్ పిన్‌బెండ్ 1సమీపంలోని అరకిలోమీటర్ మేర రక్షణ గోడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. డముకు-తైడ మధ్యలో గల 3,4,5హెయిర్ పిన్‌బెండ్ సమీపంలోని రక్షణగోడలు పూర్తిగా పడిపోయా యి. హెయిర్ పిన్‌బెండ్ 5 వద్ద ఐరెన్‌వాల్ పూర్తిగా పడిపోయింది. ఘాట్‌రోడ్డు హెయిర్ పిన్‌బెండ్ 5 మలుపు వద్ద ప్రైవేటు బస్సు 70అడుగుల లోయలో పడిన ఘటనలో నలుగురు మృత్యువాత పడగా, 22మంది తీవ్ర గాయాల పాలయ్యారు. హైదరాబాద్ షేక్‌పేటకు చెందిన 25మంది కుటుంబ సభ్యులు దినేశ్ ట్రావెల్‌కు చెందిన ప్రైవేటు బస్సులో అరకు అందాలను తిలకించేందుకు వచ్చి, తిరుగూ ప్రయాణంలోని బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో ఈ ఘటన జరిగింది. వెనువెంటనే స్పందించిన జాతీయ రహదారుల సంస్థ ఘాట్‌రోడ్డులోని కొంతవరకు రక్షణ చర్యలు చేపట్టింది

## పరిశ్రమల నుంచి వెలువడుతున్న వ్యర్థపు నీరు

# గుంతల్లో నిలిచిన తీరు



**మిర్యాలగూడ,తెలంగాణ దిశ:** తెలంగాణ ప్రాంతంలో అత్యధికంగా కాలుష్యం వెలువరించే జిల్లాల్లో హైదరాబాద్ మహానగరం తర్వాత ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధానంగా ఉంది. ఇక్కడ రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం ఆరోగ్యా లపై ప్రభావం చూపుతోంది. సాధారణంగా కాలుష్య రేణువుల స్థాయి 2.5 మైక్రాన్లు ఉండాల్సి ఉండగా అంతకంటే 1.6 శాతం నల్గొండ జిల్లాలో ఎక్కువగా ఉన్నట్లు వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ గతంలో నివేదించింది. ఈ పరిస్థితిని చూస్తే పెరుగుతున్న పరిశ్రమలతో కాలుష్యం తీవ్రత సైతం అదే రీతిలో పెరుగుతోందని అర్థమవుతోంది. ఆసియా ఖండంలోనే అత్యధికంగా బియ్యం పరిశ్రమలు ఉమ్మడి జిల్లాలో ఉన్నాయి.14 ఏళ్ల క్రితం రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నీటి, వాయుకాలుష్యం తీవ్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ పరిశ్రమల నిర్వాహకులకు మూడు రోజుల పాటు అవగాహన సదస్సులు నిర్వహించారు. పరిశ్రమల్లో వ్యర్థపు నీటిశుద్ధి ట్యాంకులు నిర్మించి వదలాలని, మిల్లుల పొగగొట్టాలు 60 అడుగులకు మించి ఎత్తులో నిర్మించాలని ఆదేశించారు. బూడిద,పొట్టు గాలిలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సిమెంటు పరిశ్రమల కాలుష్యంతో గాలి, పరిసరాలు కాలుష్యం పెరిగిపోతుండగా సమస్య తీవ్రరూపం దాల్చుతుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి దుర్వాసనలు వచ్చాయంటే చాలు చౌటుప్పల్ వచ్చినట్లుగా సంకేతం వస్తుంది. భరించలేని వాసనలు వెదజల్లే పరిశ్రమలు యాదాద్రి జిల్లాలో విస్తరించి ఉండగా వీటి కాలుష్యం వ్యర్థాలు ఒక్కోసారి రహస్యంగా తెచ్చి రహదారుల వెంట పోస్తున్నారు. జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులు ముక్కుమూసుకోకుండా వెళ్లలేని పరిస్థితి కాలుష్య తీవ్రతకు అద్దం పడుతోంది.

# అందరికీ ఇష్టమైన ఆకుకూర..!

సాధారణంగా గోంగూర అంటే చాలా మంది ఇష్టపడుతారు. గోంగూర రుచిలో మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది. గోంగూరలో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి 1, విటమిన్ బి2 , విటమిన్ బి 9 పుష్కలంగా ఉంటాయి.అంతేకాకుండా దీనిలో మెగ్నీషియం,పొటాషియం ఐరన్, రైబోఫ్లేవిన్ ,కాల్షియం, ఫాస్పరస్, కెరోటిన్‌లు ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కాగా వారంలో రెండు సార్లైనా గోంగూర తింటే హెల్త్ కు ఎంతో మంచిది అంటున్నారు నిపుణులు. గోంగూర ఆకులు ఆరోగ్యకరమైన చర్మం అండ్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. గోంగూర తింటే క్యాన్సర్ కణాల పెరుగుదల అదుపులో ఉంటుంది. ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచడంలో మేలు చేస్తుంది. హైబీపీని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా లివర్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. గోంగూర చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో తోడ్పడుతుంది. గోంగూర ఆకుల్లో విటమిన్ సి రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకం. ఈ ఆకు కూరలో ఉండే విటమిన్ సి శరీరం ఇన్ఫెక్షన్, వ్యాధులతో పోరాడటానికి మేలు చేస్తుంది. గోంగూర తింటే క్యాన్సర్ కణాల పెరుగుదల అదుపులో ఉంటుంది. ఎముకలను స్ట్రాంగ్‌గా ఉంచడంలో మేలు చేస్తుంది. గోంగూర



శరీరంలో మంటను తగ్గిస్తుంది. గుండె జబ్బుల్ని, ఆర్థరైటిస్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడు తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో మేలు చేస్తుంది. దీనిలోని ఫైబర్ రక్తప్రవాహంలోకి చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా నిరోధిస్తుంది. అంతేకాకుండా బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. మెరుగైన జీవక్రియను అందిస్తుంది.

# దానిమ్మ తొక్కలను పడేస్తున్నారా.?

దానిమ్మ..రుచితో పాటు ఆరోగ్యంలో భేష్ అనిచెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. దానిమ్మలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతుంటారు. అయితే దానిమ్మ తినే సమయంలో పైన ఉండే పొట్టును పడేస్తుంటాం. కానీ దానిమ్మ తొక్కలో టీ చేసుకొని తాగితే మరిన్ని లాభాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కతో చేసే టీతో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం. దానిమ్మ తొక్కలను వేడి నీటిలో వేసి బాగా మరిగించాలి. అనంతరం ఆ నీటిని చల్లార్చి, వడకట్టి తాగాలి. ఇలా క్రమంతప్పకుండా తీసుకుంటే చర్మం డీటాక్స్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దానిమ్మ తొక్కల్లో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. పింపుల్స్, ర్యాషెస్ వంటి సమస్యలు దూరమవుతాయి. చర్మం డీటాక్సిఫికేషన్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా దానిమ్మ తొక్కల టీ ఉపయోగపడుతుంది. దానిమ్మ తొక్కలతో తయారు చేసి టీని తీసుకోవడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. ఇక గుడ్ కొలెస్ట్రాల్ పెరగడంలో కూడా దానిమ్మ తొక్కల టీ బాగా ఉపయోగపడుతుంది. ఇక వీటితో క్యాన్సర్‌కు కూడా చెక్ పెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బ్రెస్ట్ కేన్సర్, ప్రోస్టేట్ కేన్సర్, పేగుల క్యాన్సర్‌ను దూరం చేయడంలో దానిమ్మ తొక్క టీ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. నిత్యం జలుబు, దగ్గుతో



బాధపడేవారికి కూడా దానిమ్మ తొక్కల టీ బాగా సహాయపడుతుంది. ముఖ్యంగా శ్వాస సంబంధిత సమస్యలు, కఫం సమస్యతో బాధపడేవారు దానిమ్మ తొక్కల టీని తీసుకోవాలని చెబుతున్నారు. గొంతు ఇన్ఫెక్షన్, గొంతులో నొప్పి వంటి సమస్యలను దూరం చేస్తుంది. డయాబెటిస్ వ్యాధితో ఇబ్బందిపడేవారికి కూడా ఈ టీ మేలు చేస్తుంది. క్రమం తప్పకుండా ఈ టీని తీసుకోవడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్‌లోకి వస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ తగ్గి గుండె సంబంధిత సమస్యలు రాకుండా ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.


# ఉదయాన్నే రస్క్ టీ తీసుకుంటున్నారా..?



ఉదయాన్నే టీలో రస్క్ తినేవారు చాలా మంది ఉంటారు. ఇంకొంతమందికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తరచుగా టీ, రస్క్ తినే అలవాటు కూడా ఉంటుంది. అయితే రస్క్, టీ కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడో ఒకసారి అయితే పర్లేదుకానీ, రోజూ అదే పనిగా తీసుకుంటే మాత్రం అనారోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ రస్క్, టీ తీసుకోవడం వల్ల వచ్చే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రస్క్ తయారీ కోసం పిండి, చక్కెర, పామాయిల్‌ను ఉపయోగిస్తారు. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇవి తినడం వల్ల మలబద్ధకం సమస్యకు దారి తీసే ప్రమాదం కూడా ఉందంటున్నారు. ఇది బరువు పెరగడానికి కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఇందులో వీటిలో తయారీలో ఉపయోగించే గ్లూటెన్ ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. ఇక రస్క్‌ల తయారీలో ఉపయోగించే ట్రాన్స్ ఫ్యాట్స్ శరీర జీవక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. వీటివల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు వేగంగా పెరిగే అవకాశాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. దీర్ఘకాలంలో ఇవి గుండె సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉంటాయనేది నిపుణుల మాట.

అధిక మొత్తంలో చక్కెర, పిండి ఉండే ఈ రస్క్‌లు బరువు పెరగడానికి కారణమవుతాయి.ఇది గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇవి తినడం వల్ల మలబద్ధకం సమస్యకు దారి తీసే ప్రమాదం కూడా ఉందంటున్నారు. ఇది బరువు పెరగడానికి కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. అంతేకాదు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి కూడా దారి తీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రస్క్‌ల తయారీలో మైదా పిండిని ఉపయోగిస్తారు. ఉదయం పరిగడుపున మైదాతో చేసిన ఈ ఫుడ్‌ను తీసుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం పడుతుంది. మలబద్ధకం, కడుపులో ఉబ్బరం, కడుపులో నొప్పి వంటి సమస్యలు వేధిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే వీలైనంత వరకు పరిగడుపున కాకుండా సాయంత్రం, అది కూడా రెగ్యులర్‌గా కాకుండా అప్పుడప్పుడు తీసుకుంటే పర్వాలేదని సూచిస్తున్నారు.

# కిస్మిస్‌లను ఇలా తీసుకోండి...



కిస్మిస్‌లు ఆరోగ్యానికి ఎంతలా మేలు చేస్తాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని విటమిన్లు, మినరల్స్ శరీర నిర్మాణానికి తోడ్పడుతాయి. అయితే సహజంగా మనం కిస్మిస్‌లను నేరుగా అలాగే తినేస్తుంటాం. అయితే అలా కాకుండా కిస్మిస్ నీటిని తీసుకోవడం వల్ల మరిన్ని గొప్ప ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. రాత్రంతా కిస్మిస్‌లను నానబెట్టి ఉదయాన్నే పడగడుపు ఆ నీటిని తాగితే శరీరంలో మార్పులు జరుగుతాయని అంటున్నారు. రోజూ ఉదయం పరగడుపున కిస్మిస్ నీళ్లు తాగితే కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రతీరోజూ కిస్మిస్ నీటిని తాగడం వల్ల చర్మం ఆరోగ్యం మెరుగవుతుంది. రోజూ ఈ నీటిని తీసుకోవడం వల్ల చర్మం నిగనిగలాడుతుంది. ఇందులోని విటమిన్లు, మినరల్స్ చర్మం రంగు మెరుగుపడుతుంది. కేశ సంరక్షణకు కూడా ఈ నీరు ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త హీనత సమస్యను దూరం చేయడంలో ఈ కిస్మిస్ నీరు ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ప్రతీరోజూ ఈ నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. దీంతో ఎనీమియా సమస్యకు చెక్ పెట్టొచ్చు. ముఖ్యంగా గర్భిణీలకు ఎంతో మేలు చేస్తుంది. కిస్మిస్ నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి పెద్ద మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఉపయోగపడుతుంది. ప్రతీ రోజూ కిస్మిస్ నీటిని తాగడం వల్ల జలుబు, దగ్గు వంటి సీజనల్ వైరల్ వ్యాధులు రాకుండా అడ్డుకట్ట వేయడంలో ఉపయోగపడుతుంది.ఈ నీటిని తీసుకోవడం వల్ల చర్మం నిగనిగలాడుతుంది. ఇందులోని విటమిన్లు, మినరల్స్ చర్మం రంగు మెరుగుపడుతుంది. కేశ సంరక్షణకు కూడా ఈ నీరు ఎంతో తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్త హీనత సమస్యను దూరం చేయడంలో ఈ కిస్మిస్ నీరు ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ప్రతీరోజూ ఈ నీటిని తీసుకోవడం వల్ల లివర్ సంబంధిత సమస్యలను దూరం చేయడంలో కూడా కిస్మిస్ నీరు ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా లివర్ డీటాక్స్ చేసేందుకు ఈ నీళ్లు బాగా పనిచేస్తాయి. లివర్ ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలంటే ఈ అలవాటును చేసుకోవాలని సూచిస్తున్నారు. జీర్ణ సంబంధిత సమస్యలు దూరం కావడంలో కూడా కిస్మిస్ నీళ్లు కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా మలబద్ధకం, ఎసిడిటీ, గ్యాస్ వంటి సంబంధితన సమస్యలను దూరం చేయడంలో ఇవి బాగా పనిచేస్తాయి. అంతేకాకుండా బరువు తగ్గడంలో కూడా కిస్మిస్ నీళ్లు ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215